జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు
9440231967, 7989694528

రంగారెడ్డి | గురువారం 26 జూన్ 2025 | సంపుటి : 15 | సంచిక : 263 | వెల: రూ.5 | పేజీలు: 08 | RNI NO.APTEL/2010/36516

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పూర్ణిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

## ఆ రెండు అరాచకాలు దేశ ప్రజలకు

# కేస్ స్టడీస్



- చెడు పనులు చేస్తే చరిత్ర హీనులుగా మిగిలిపోతారనటానికి ఎమర్జెన్సీనే ఓ ఉదాహరణ
- మంచి రోజులే కాదు, చీకటి రోజులు కూడా గుర్తు పెట్టుకోవాలి
- మంచి, చెడుకు మధ్య వ్యత్యాసం ప్రజలకు తెలియాలి
- ఆడబిడ్డలకు పెళ్ళిళ్ళు చేయాలంటే ఐదారు తరాలు చూస్తారు

**అమరావతి**

1975, జూన్ 25 భారత ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసిన రోజుని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు. అమరావతిలో నిర్వహించిన సంవిధాన్ హత్య దివాస్‌లో సీఎం చంద్రబాబు పాల్గొని అనేక విషయాలపై ప్రసంగించారు. నేటితో భారతదేశంలో అప్పటి ప్రధాని ఇందిరాగాంధీ విధించిన ఎమర్జెన్సీకి 50 ఏళ్లు అని చెప్పిన చంద్రబాబు, ఎమర్జెన్సీని ఒక చీకటి రోజుగా అభివర్ణించారు. మంచి రోజులే కాదు, చీకటి రోజులు కూడా గుర్తు పెట్టుకోవాలి.. మంచి, చెడుకు మధ్య వ్యత్యాసం ప్రజలకు తెలియాలని చంద్రబాబు అన్నారు. అప్పట్లో ప్రధానిగా ఉన్న ఇందిరాగాంధీ అత్యవసర పరిస్థితి విధించి దేశంలోని సామాన్య ప్రజల్ని హింసించారని చంద్రబాబు అన్నారు. అలహాబాద్ హై కోర్టు ఇందిరాగాంధీ ఎన్నిక చెల్లదు అని చెప్పిందన్న విషయాన్ని గుర్తు చేసిన చంద్రబాబు, ఎమర్జెన్సీ తరహాలోనే ఏపీలో గత ప్రభుత్వ పాలన జరిగిందన్నారు. దీంతో పవన్ కళ్యాణ్, నరేంద్ర మోదీతో కలిసి కూటమిగా ఏర్పడి రాష్ట్రాన్ని కాపాడుకున్నామని బాబు చెప్పారు. ఆడబిడ్డలకు పెళ్ళిళ్ళు చేయాలంటే ఐదారు తరాలు చూస్తారు. రాజకీయ నాయకుడిని ఎంపిక చేసేటప్పుడు ఎందుకు పాటించరు? అని చంద్రబాబు ప్రశ్నించారు. పాలన ఎలా ఉండకూడదో ఎమర్జెన్సీ ఓ కేస్ స్టడీ అయితే, పాలకులు ఎలా ఉండకూడదో జగన్ ఓ కేస్ స్టడీ అని చంద్రబాబు చెప్పారు చెడు పనులు చేస్తే చరిత్ర హీనులుగా మిగిలిపోతారనటానికి ఎమర్జెన్సీనే ఓ ఉదాహరణ అని చంద్రబాబు చెప్పారు. దాడులు, విధ్వంసం, విద్వేషంతో సాగుతున్న పాలనను అంతమొందించేందుకే నేను-పవన్ కళ్యాణ్ చేతులు కలిపామని, విధ్వంసం నుంచి పునర్నిర్మాణం - మిగతా3లో



### జగన్ ర్యాలీలపై నిషేధం విధించాలని వైఎస్ షర్మిల డిమాండ్

- సింగయ్య మృతి ఘటనలో జగన్‌పై ఏపీసీసీ చీఫ్ షర్మిల ఆగ్రహం
- మూడు కార్లకే అనుమతి ఉంటే, వేల మందితో ఎలా పర్యటిస్తారని ప్రశ్న
- ప్రమాదంలో గాయపడిన వ్యక్తిని జగన్ పట్టించుకోలేదని ఆరోపణ
- జగన్ తీరుపై పోలీసుల నిర్లక్ష్యంపై కూడా షర్మిల విమర్శలు
- జగన్ పర్యటనలు, ప్రదర్శనలు నిషేధించాలని డిమాండ్

## అణు కేంద్రాలపై దాడులు.. తీవ్ర నష్టాన్ని అంగీకరించిన ఇరాన్



- ఇరాన్ అణు స్థావరాలపై అమెరికా, ఇజ్రాయెల్ దాడులు
- మూడు కీలక అణు కేంద్రాలు ప్రధాన లక్ష్యం
- మా అణు కేంద్రాలకు తీవ్ర నష్టమన్న ఇరాన్
- నష్టాన్ని ధ్రువీకరించిన ఇరాన్ విదేశాంగ శాఖ
- దాడులను ఖండించని ఐఏఈఏపై ఇరాన్ ఆగ్రహం



## "యోగాంధ్ర"పై ప్రధాని మోదీ ప్రశంసల జల్లు.. దేశానికే ఆదర్శమన్న ప్రధాని

- కేంద్ర కేబినెట్ సమావేశంలో "యోగాంధ్ర" పై ప్రధాని మోదీ ప్రశంసలు
- ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేశ్ ల కృషిని కొనియాడిన ప్రధాని
- ఇంత భారీ యోగా కార్యక్రమాన్ని ఎప్పుడూ చూడలేదని మోదీ వ్యాఖ్య
- యోగాంధ్ర నివేదికను ఇతర రాష్ట్రాలకు పంపుతామన్న కేంద్రం
- విశాఖ యోగా దినోత్సవంలో 3 లక్షల మందితో గిన్నిస్ రికార్డ్
- గిరిజన విద్యార్థుల సూర్య నమస్కారాలకూ మరో గిన్నిస్ రికార్డ్



### ఇక ఏడాదికి రెండుసార్లు పదో తరగతి పరీక్షలు

- సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ ఏడాది నుంచి రెండుసార్లు పది పరీక్షలు నిర్వహించేందుకు గ్రీన్ సిగ్నల్
- రెండో విడత పదో తరగతి పరీక్షలను ఆప్షనల్‌గా పెట్టింది



### ప్రజాస్వామ్యానికి చీకటియుగం 'ఎమర్జెన్సీ'.. కేంద్ర క్యాబినెట్

- శుభాంశు శుక్లాతో కూడిన మిషన్ విజయవంతంగా అంతరిక్షంలోకి ప్రవేశించడాన్ని స్వాగతిస్తూ ఆమోదం
- పుణె మెట్రో రైలు విస్తరణకు ఆమోదం



### ఖర్గే చురకలు.. శశిథరూర్ కౌంటర్!

- నాకు ఇంగ్లీష్ చదవడం అంత బాగా రాదు
- కానీ, శశిథరూర్ భాష చాలా బాగుంటుంది.
- భారత సైన్యానికి మద్దతుగా విపక్షాలన్నీ ఏకతాటిపైకి వచ్చాయి

## ప్రజలు మనపై బాధ్యత పెట్టారు,

# జాగ్రత్తగా పని చేయాలి

- మచిలీపట్నం అంటే టీడీపీ, టీడీపీ అంటేనే మచిలీపట్నం
- పార్టీ నేతలు కష్టకాలాన్ని మర్చిపోకూడదు
- కూటమి ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమాన్ని జులై 2 నుంచి ఇంటింటికీ తీసుకెళ్లాలి
- ఈ ఏడాది నిరుద్యోగ భృతి అందిస్తాం
- వైసీపీ నేతలు ఇప్పటికీ అహంకారపూరితంగా మాట్లాడుతున్నారు
- మచిలీపట్నం నియోజకవర్గ టీడీపీ నేతలు, కార్యకర్తలతో సమన్వయ సమావేశంలో మంత్రి లోకేష్



**అమరావతి**

రాష్ట్ర చరిత్రలో గతంలో ఎన్నడూ లేని విధంగా రాష్ట్ర ప్రజలు మనమైన ఎంతో నమ్మకంతో ప్రజలు మనపై బాధ్యత పెట్టారని, కష్టపడి ప్రజాసమస్యలు పరిష్కరించాలని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. మచిలీపట్నం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, నేతలతో మంత్రి నారా లోకేష్ సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. మచిలీపట్నం అంటే తెలగుదేశం పార్టీ, తెలుగుదేశం పార్టీ అంటేనే మచిలీపట్నం. ఇక్కడ ఎప్పుడైతే గెలిచామో అప్పుడే రాష్ట్రవ్యాప్తంగా విజయం సాధించాం. మంత్రి కొల్లు రవీంద్రపై గత ప్రభుత్వంలో ఎన్ని అక్రమ కేసులు పెట్టి వేధించినా టీడీపీ కోసం, చంద్రబాబునాయుడు గారికోసం నిలబడ్డారు. మచిలీపట్నంలో అక్రమ కేసులతో ఎంత వేధించినా పార్టీ పిలుపునిచ్చిన అన్ని కార్యక్రమాల్లో పాల్గొని విజయాన్ని సాధించి పెట్టిన కార్యకర్తలకు నమస్కారాలు. నేను ఈ రోజు మచిలీపట్నం వస్తుంటే అడుగడుగునా పోలీసులు ఉన్నారు. - మిగతా3లో



### 2019 నుంచి ఏపీలో ఎమర్జెన్సీ పాలనే నడిచింది

- గంజాయిపై తమ ప్రభుత్వం ఉక్కుపాదం మోపుతోంది
- హెూంమంత్రి వంగలపూడి అనిత
- ఈగల్ టీం ఏర్పాటు చేసి గంజాయి రవాణా, కొనుగోలుని అడ్డుకుంటున్నాం
- పోలీసుల సూచనలు సైతం పెడచెవిన పెట్టి మరీ మనుషుల ప్రాణాలు తీస్తుంటే ఊరుకోవాలా

**అమరావతి**

వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి ఆంధ్రప్రదేశ్ హెూం మంత్రి వంగలపూడి అనిత స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. వైసీపీ మూకలు ఇంకోసారి రప్పా రప్పా అంటే ప్రజలు ఎదురు తిరిగి కొడతారని హెచ్చరించారు. జగన్ అతని బ్యాచ్ ఆటలు ఇకపై సాగవని వార్నింగ్ ఇచ్చారు. బుధవారం ఏపీ సచివాలయంలో హెూం మంత్రి అనిత - మిగతా3లో

# రీకాలింగ్ చంద్రబాబూస్ మ్యానిఫెస్టో

- క్యూఆర్ కోడ్‌తో ఇక ఇంటింటికీ బాబు మోసాలు..
- ప్రారంభించిన వైఎస్ జగన్
- రాష్ట్రంలో ప్రభుత్వం మారి సంవత్సరం అవుతోంది
- ఇంత తక్కువ వ్యవధిలో ఒక ప్రభుత్వంపై వ్యతిరేకత
- ఈ స్థాయిలో గతంలో ఏనాడూ లేదు
- అంత తక్కువ కాలంలోనే ఇంత దారుణమైన ప్రజా వ్యతిరేకత కనిపిస్తోంది



**గుంటూరు**

వైఎస్సార్‌సీపీ విస్తృతస్థాయి సమావేశంలో ఆ పార్టీ అధినేత వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి కీలక నిర్ణయం తీసుకున్నారు. ఎన్నికల టైంలో చంద్రబాబు ఇచ్చిన హామీలు. అమలు చేయకపోవడాన్ని ప్రజల్లో ఎండగడుతూ.. 'రీకాలింగ్ చంద్రబాబూస్ మ్యానిఫెస్టో'.. 'చంద్రబాబు మ్యానిఫెస్టోను గుర్తుకు తెస్తూ..' పేరుతో ఐదువారాల పాటు బృహత్తర కార్యక్రమం జరపాలని ఆయన నిర్ణయించారు. ఇందుకు సంబంధించిన క్యూ ఆర్ కోడ్‌ను ఆవిష్కరించిన ఆయన.. ఇంటింటికీ దాన్ని చేర్చేలా కార్యక్రమం ప్రారంభించారు. బుధవారం తాడేపల్లిలోని వైయస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో జరిగిన పార్టీ విస్తృతస్థాయి సమావేశంలో వైఎస్ జగన్ కీలక వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలో ప్రభుత్వం మారి సంవత్సరం అవుతోంది. ఇంత తక్కువ వ్యవధిలో ఒక - మిగతా3లో

# అమ్మవారి పండుగలో అధికారుల పాత్ర అత్యంత కీలకం

పండుగ నిర్వాహణలో వారి సేవలు వెలకట్టలేనివి
ప్రతీ ఒక్క శాఖ విస్తృతంగా కృషి చేశారు
సేవలకు గుర్తింపుగా అధికారులకు ఘన సన్మానం
వివిధ శాఖల అధికారులను వైభవంగా సన్మానించిన అమ్మవారి పండుగ కమిటీ సభ్యులు





**పొందూరు, ప్రజా జ్యోతి న్యూస్ :** 15 ఏళ్లు తర్వాత పొందూరు తో పాటు ఏడు గ్రామాలలో దిగ్విజయంగా జరిగిన శ్రీ పొందూరు పైడితల్లి అమ్మవారి పండుగ దిగ్విజయంగా జరగడంలో వివిధ శాఖల ప్రభుత్వ అధికారులు కీలక పాత్ర పోషించారు. ప్రతీ ఒక్క అంశంలో ప్రత్యేక శ్రద్ధ వహించి ఎక్కడా ఎటువంటి విఘాతం కలుగకుండా ,ప్రజలు ఇబ్బందులు పడకుండా అన్ని రకాల చర్యలు చేపట్టారు. ఈ మేరకు వారి సేవలకు గుర్తింపుగా పోలీస్ శాఖ , విద్యుత్ శాఖ , పంచాయతీ శాఖ , ఆర్. డ.బ.ల్యూ.ఎస్, ,వైద్య శాఖ ,రెవెన్యూ శాఖ తో పాటు పలు శాఖలకు సంబంధించిన అధికారులను పైడితల్లి అమ్మవారి పండుగ కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ సన్మాన కార్యక్రమాన్ని బుధవారం నాడు పొందూరు మండల కేంద్రంలో మండల పరిషత్ కార్యాలయంలో వైభవంగా నిర్వహించారు. ప్రతీ ఒక్క శాఖ చేసిన సేవలను వివరిస్తూ వారి సేవలను అభినందించారు. ఈ సందర్భంగా ఆమదాలవలస సి. ఐ సత్యన్నారాయణ , పొందూరు ఎస్. ఐ సత్యన్నారాయణ , తహసీల్దార్ వెంకటేష్ రామానుజుల , విద్యుత్ శాఖ ఏ.డి రమణ మూర్తి , పంచాయతీ ఈ. ఓ మోహన్ బాబు ,తాడి వలస పి.హెచ్.సి డాక్టర్ నవీన్ కుమార్ , ఆర్. డబల్యూ.ఎస్ ఏ.ఈ ఎం.వి.కె నాయుడు తో పాటు పలు శాఖల అధికారులను,గ్రామాన్ని దీప కాంతులతో అత్యంత సుందరంగా మార్చిన లైటింగ్ సిబ్బందిని శాలువాతో ఘనంగా సన్మానించి మోమెంటోస్ అందజేశారు. అనంతరం సి. ఐ సత్యన్నారాయణ ,ఎస్. ఐసత్యన్నారాయణ ,తహసీల్దార్ వెంకటేష్ మాట్లాడుతూ అమ్మవారి పండుగ నిర్వాహణలో భాగస్వామ్యులు కావడం అదృష్టంగా భావిస్తున్నామన్నారు. ఎంతో మహిమ గల అమ్మవారి ఆశీస్సులు ఎల్లప్పుడూ ప్రజలపై ఉండాలని ఆకాంక్షించారు. అమ్మవారి పండుగ నిర్వహించడం అంటే ఒక్క శాఖ తో మాత్రమే అయ్యేది కాదని అన్ని శాఖల సమన్వయంతో కృషి వల్లనే నేడు విజయవంతంగా పండుగ మహోత్సవం ముగిసిందన్నారు. సుదీర ప్రాంతాల నుండి అధిక సంఖ్యలో తరలివచ్చిన ప్రతీ ఒక్కరినీ దృష్టిలో పెట్టుకోవడం జరిగిందన్నారు. పండుగ నిర్వాహణకు చేసిన ఏర్పాట్లను చూసి ప్రతీ ఒక్కరూ ఆశ్చర్యభరితం అయ్యారని తెలిపారు. అధికారుల కృషి తో పాటు అమ్మవారిని గ్రామంలోకి తెచ్చిన నాటి నుండి అమ్మవారి పండుగ ముగిసే వరకు అమ్మవారి పండుగ కమిటీ సభ్యులు విస్తృతంగా కృషి చేశారన్నారు. అమ్మవారి పండుగలో అధికారులను భాగస్వామ్యులు చేసి పలు సూచనలు సలహాలు అందజేసి , పండుగ విజయవంతం కావడానికి ప్రత్యేకంగా కృషి చేసిన ఆమదాలవలస ఎమ్మెల్యే , రాష్ట్ర పి. యూ.సి చైర్మెన్ కూన రవికుమార్ కు అధికారులతో పాటు పండుగ కమిటీ సభ్యులు ఈ సందర్భంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అమ్మవారి పండుగ కమిటీ సభ్యులు ,అధికారులు పాల్గొన్నారు.

## ఎమర్జెన్సీని ఎత్తివేయుటకు పాటుపడిన రాజ్యాంగాన్ని కాపాడుకుందాం:

బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు కొలిమి రామాంజనేయులు,బిజెపి పట్టణ అధ్యక్షులు వాసం రవిబాబు



**గుంతకల్లు జూన్ 25 (ప్రజా జ్యోతి):** కాంగ్రెస్ పార్టీ వవిధించిన ఎమర్జెన్సీ భారత దేశ చరిత్రలో ఒక చీకటి అధ్యాయంగా మిగిల్చిన రోజు ఎమర్జెన్సీనీ ఎత్తివేయుటకు పాటుపడి, రాజ్యాంగ విలువలను కాపాడుటకు భారత రాజ్యాంగాన్ని కాపాడుకుందాం అని భారతీయ జనతా పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు కొలిమి రామాంజనేయులు,బిజెపి గుంతకల్లు పట్టణ అధ్యక్షులు వాసం రవిబాబు అన్నారు. భారతీయ జనతా పార్టీ కేంద్ర మరియు రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు బుధవారం గుంతకల్లు పట్టణంలో ఎస్ జె పి హై స్కూల్ నందు బిజెపి పట్టణ అధ్యక్షులు వాసం రవిబాబు అధ్యక్షతన కేంద్ర ప్రభుత్వం ప్రధాని నరేంద్ర మోడీ సుపరిపాలన 11 సంవత్సరాల వికాసిత్ భారత్ కార్యక్రమంలో భాగంగా జూన్ 25 ఎమర్జెన్సీ 1975 అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం నిరంకుశ పాలనకు భారత దేశంలో ఎమర్జెన్సీ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ఎమర్జెన్సీ అంశంలో పోరాటం చేస్తూ అరెస్ట్ అయి జైలు శిక్ష అనుభవించినటువంటి నాయకులు జీవి కొండయ్య, చింతా మునుస్వామి పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ 1975లో కాంగ్రెస్ ప్రభుత్వంలో ఎమర్జెన్సీ విధిస్తూ పాలన చేసిన చీకటి రోజు వ్యక్తి స్వేచ్ఛకు సమాధి కట్టి రాజ్యాంగాన్ని పరిహాసిం చిన రోజు,కాంగ్రెస్ పార్టీ వవిధించిన ఎమర్జెన్సీ భారత దేశ చరిత్రలో ఒక చీకటి అధ్యాయంగా మిగిల్చిన రోజు అని,ఎమర్జెన్సీనీ ఎత్తివేయుట కు పాటుపడి,రాజ్యాంగ విలువలను పోవాలని,జైళ్లలో మగ్గిన ఎందరో మహనీయుల సేవలను స్మరించుకుంటూ ప్రతి ఒక్క విద్యార్థి ప్రతి ఒక్క పౌరుడు జాతీయ భావంతో దేశం కోసం స్వతంత్రం కోసం ప్రాణవార్పించిన ఎందరో మహానుభావుల యొక్క జీవిత చరిత్రలు నేటి యువత తెలుసుకోవాలని అలాగే కేంద్ర ప్రభుత్వం ప్రధాని నరేంద్ర మోడీ సారథ్యంలో దేశం అభివృద్ధి రంగం వైపు పరుగు పెడుతుందని దేశ ప్రజల అభివృద్ధి కోసం ప్రవేశపెట్టిన అభివృద్ధి పథకాలు తెలుసుకొ ని లబ్ధి పొందాలని ప్రతి ఒక్కరు దేశాభివృద్ధికి భారత రాజ్యాంగ పరిరక్షణకు పాటుపడాలని తెలియజేశా రు.అనంతరం జీవి కొండయ్యకి చింతామణి స్వామి కి హెచ్ఎం వేణుగోపాల్ రెడ్డి కి రంగస్వా మి కి శాలువాలు వేసి సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో 400 మంది స్కూల్ విద్యార్థులు మరియు బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు కొలిమి రామాంజనేయులు, జిల్లా ప్రధాన కార్యదర్శి, సింగంశెట్టి విశ్వనాథ్,కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుర్రం సూర్యనారాయణ,పట్టణ ప్రధాన కార్యదర్శి దాసరి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## వెన్నా శివ ఆధ్వర్యంలో ఘనంగా ఎమ్మెల్యే సత్యప్రభ రాజా తనయుడు సాయి తర్షిత్ జన్మదిన వేడుకలు



**కాకినాడ జిల్లా ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్** ప్రతిపాడు నియోజకవర్గం శంఖవరం మండలం రాష్ట్ర టిఎన్టియుసి ఉపాధ్యక్షుడు వెన్నా శివ నివాసంలో దివంగత నేత స్వర్గీయ వరుపుల రాజా,ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ గారాల తనయుడు వరుపుల సాయి తర్షిత్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.అదే విధంగా సాయి తర్షిత్ పుట్టినరోజు సందర్భంగా ప్రత్తిపాడు నియోజకవర్గ వ్యాప్తంగా పలు గ్రామాలలో టీడీపీ శ్రేణులు కేక్ కట్ చేసి స్వీట్స్ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా కాకినాడ జిల్లా శంఖవరం మండలం కత్తిపూడి గ్రామంలో రాష్ట్ర టిఎన్టియుసి ఉపాధ్యక్షుడు వెన్నా ఈశ్వరుడు ( శివ) ఆధ్వర్యంలో నిర్వహించిన సాయి తర్షిత్ జన్మదిన వేడుకల్లో పెద్ద సంఖ్యలో టిడిపి శ్రేణులు పాల్గొని కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియచేశారు.ఈ సందర్భంగా వెన్నా శివ మాట్లాడుతూ తమ నాయకుల వారసుడు పుట్టినరోజు వేడుకలు నిర్వహించుకోవడం సంతోషంగా ఉందని,సాయి తర్షిత్ ఆయురారోగ్యాలతో,సుఖ సంతోషాలతో జీవించాలని,ఉన్నత విద్యనభ్యసించి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సాధనాల లక్ష్మీబాబు,అధిక సంఖ్యలో అభిమానులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## తమ విధులలో అమోఘమైన సేవలు అందించి బదిలీపై వెళ్లిన రెవెన్యూ అధికారులకు ఘన వీడ్కోలు



**గుంతకల్లు జూన్ 25 (ప్రజా జ్యోతి):** బుధవారం సాయంత్రం గుంతకల్లు రెవిన్యూ డివిజనల్ కార్యాలయం నందు పనిచేసి బదిలీ పై వెళ్లిన డిప్యూటీ తహసిల్దార్లు ఉదయ్ భాస్కర్ ని,శాంతకుమారిని ,సీనియర్ అసిస్టెంట్ షేక్ష వలిని ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమా నికి గుంతకల్లు ఆర్డీవో శ్రీనివాస్ సభ అధ్యక్షత వహించగా ముఖ్య అతిథులుగా గుంతకల్లు మున్సిపల్ కమిషనర్ నయిమ్ అహ్మద్ గుంతకల్లు రెవెన్యూ డివిజన్ ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబర్ జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ హరి ప్రసాద్ యాదవ్ పాల్గొని ప్రసంగిస్తూ బదిలీపై వెళ్లిన అధికారులు ప్రజలు సమస్యలను అశ్రద్ధ చేయకుండా పరిష్కరించి ప్రజల మన్ననలు పొందారని ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు అందేలా చూడడంలో కీలకపాత్ర వహించారని వారి సేవలను కొనియాడారు. అనంతరం ఘనంగా సత్కరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో గుంతకల్ ఆర్డీవో ఆఫీస్ డివిజనల్ పరిపాలన అధికారి వై. భూషణం గుంతకల్లు ఎమ్మార్వో రమాదేవి వీఆర్వో కృష్ణ 8 మండలాలకు చెందిన తహసీల్దారులు డిప్యూటీ తాసిల్దార్లు ఆర్ ఐ లు వీఆర్వోలు, వీఆర్ఏలు పాటు రెవెన్యూ సిబ్బంది పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది.

## సేవలకు గుర్తింపుగా ఘన సత్కారం



జి సిగడాం,ఆమదాలవలస మండలానికి బదిలీ అయినా మండల ఏ. ఓ బి బాబ్జీ, ఏ.ఎస్.ఓ శేఖర్ బాబు ఘనంగా సత్కరించిన వ్యవసాయ శాఖ సిబ్బంది




**పొందూరు ,ప్రజా జ్యోతి న్యూస్ :** పొందూరు మండల వ్యవసాయ శాఖాధికారి గా విధులు నిర్వహించిన బెండి బాబ్జీ ను వ్యవసాయ శాఖ సిబ్బంది బుధవారం నాడు ఘనంగా సత్కరించారు. సాధారణ బదిలీ లో భాగంగా ఈయన పొందూరు నుండి జి సిగడాం మండలానికి బదిలీ అయ్యారు. ఈ మేరకు ఆయనను వ్యవసాయ శాఖ ఎ.డి వడ్డాది శ్రీనివాస రావు ,తహసీల్దార్ వెంకటేష్ రామానుజుల పుష్పగుచ్ఛం అందజేసి,శాలువాతో ఘనంగా సత్కరించి, ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ ఎన్నో రకాల సేవలను ఏ .ఓ బాబ్జీ అందజేశారన్నారు. రైతులకు ప్రభుత్వం అందించే విత్తనాలను ,ఎరువులను అందిస్తూ పంట సాగులో అధిక దిగుబడి సాధించే దిశగా పలు సూచనలు అందించి పంటల ఉత్పత్తికి విశేషంగా కృషి చేశారన్నారు. ప్రభుత్వం రైతుల శ్రేయస్సు కోసం అమలు చేసే కార్యక్రమాలను ఎప్పటికప్పుడు నిర్వహిస్తూ రైతుల్లో మరింత చైతన్యం తీసుకువచ్చారన్నారు. జి సిగడాం మండల ఏ. ఓ గా సేవలు అందజేసి మరింత గా పేరు ప్రఖ్యాతలు సాధించాలని ఆకాంక్షించారు. ఈయనతో పాటు ఆమదాలవలస మండలానికి బదిలీ అయిన ఎ.ఎస్. ఓ శేఖర్ బాబును ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రస్తుత వ్యవసాయ శాఖ ఏ.ఓ మొజ్జాడ శ్రీనివాస్ బాబు,సిబ్బంది పాల్గొన్నారు.

## వైకాపా పట్టణ నూతన కమిటీ నాయకులకు శుభాకాంక్షలు తెలిపిన అనంతపురం జిల్లా ఉపాధ్యక్షురాలు

వై.నైరుతి రెడ్డి



**గుంతకల్లు జూన్ 25 (ప్రజా జ్యోతి):** పట్టణంలో మాజీ శాసన సభ్యులు వై.వేంకటరామిరెడ్డి క్యాంప్ కార్యాలయం నందు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ గుంతకల్లు పట్టణ యువజన విభాగం నూతన కమిటీ ఎన్నికైన సందర్భంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అనంతపురం జిల్లా ఉపాధ్యక్షురాలు వై.నైరుతి రెడ్డి నూతన పట్టణ అధ్యక్షుడు ,ఉపాధ్యక్షులు ,కార్యదర్శులు ,సహాయ కార్యదర్శులు, కమిటీ సభ్యులు అందరూను కలవటం జరిగింది.పట్టణ యువజన విభాగంలో చోటు కల్పించిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ని,గుంతకల్లు నియోజకవర్గం సమన్వయకర్త మాజీ శాసన సభ్యులు వై.వేంకటరామిరెడ్డికి,అనంతపురం జిల్లా ఉపాధ్యక్షురాలు వై.నైరుతి రెడ్డి కి,యువ నాయకుడు మంజునాథ్ రెడ్డికి కృతజ్ఞతలు తేలిప్యారు. నూతనంగా ఎన్నికైన వైఎస్ఆర్సిపి యువజన విభాగం గుంతకల్లు పట్టణ కమిటీ నాయకులు అందరికి నైరుతి రెడ్డి శాలువలు వేసి పూష్పా గుచ్చులు ఇచ్చి శుభాకాంక్షలు తెలపడం జరిగింది.పార్టీ అభ్యర్థికి గుంతకల్లు నియోజకవర్గంలో యువతి, యువకులకు ,నిరుద్యోగులకు కూటమి ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన హామీలు అమలు కోసం జగన్మోహన్ రెడ్డి నిముఖ్యమంత్రిగా, వై.వేంకటరామిరెడ్డి ని ఎమ్మెల్యేగా చేసుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం గుంతకల్లు నియోజకవర్గం అధ్యక్షుడు అబ్దుల్ భాసిద్, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు ఎం డి ఆర్.ఖలీల్, ఉపాధ్యక్షులు తిమ్మప్ప, మహిళల విభాగం పట్టణ అధ్యక్షురాలు దర్గా చెన్నమ్మ, 6వ వార్డ్ ఇంచార్జ్ దర్గా నాయుడు ఐటి వింగ్ ఉపాధ్యక్షులు ఎస్ ఎం.భాషా, గుంతకల్లు పట్టణ నూతన యువజన విభాగం అధ్యక్షుడు బోయ మనోజ్ కుమార్, ఉపాధ్యక్షులు ఫాయాజ్,చుక్క శీన,జనరల్ సెక్రటరీ ప్రశాంత్, కార్యదర్శులు మధు,అనిల్ కుమార్,హరికృష్ణ, ఎక్సిక్యూటివ్ మెంబర్స్, జాఫర్,మైనుల్ల,ముస్తఫా,కుళ్ళాయి స్వామి,దేవేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## బాపట్లలో కోర్టు భవనానికి 2.80 ఎకరాల భూమి సిద్ధం






**బాపట్ల, జూన్ 25 ( ప్రజా జ్యోతి జిల్లా స్టాఫ్ రిపోర్టర్)** బాపట్ల పట్టణంలో జిల్లా కోర్టు భవన సముదాయానికి అవసరమైన 2.80 ఎకరాల భూమిని సిద్ధం చేసామని జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి తెలిపారు. బుధవారం అమరావతి నుంచి సిసిఎల్ఏ ప్రత్యేక కార్యదర్శి జయలక్ష్మి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఆయన మాట్లాడారు. కోర్టు నిర్మాణానికి 10 ఎకరాల అవసరం ఉన్నప్పటికీ, ప్రభుత్వానికి చెందిన 2.80 ఎకరాలు ఈతరానికి అందుబాటులో ఉన్నాయని, భూమికి సంబంధించిన దస్త్రాలు త్వరలో న్యాయశాఖకు పంపిస్తామని తెలిపారు.ఈ సందర్భంగా కలెక్టర్ అన్నదాత సుఖీభవ, తల్లికి వందనం పథకాల అమలు, రైతులకు 7,602 స్మార్ట్ కార్డుల పంపిణీ విషయాలు వివరించారు.సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి గంగాధర్ గౌడ్, ఆర్డిఓ గ్లోరియా, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## నాటు సారా నిర్మూలనలో ముందున్న బాపట్ల కలెక్టర్ వెంకట మురళి

నవోదయం 2.0 ఫలితంగా నాటు సారా ఉత్పత్తికి అడ్డుకట్ట
రెండు నెలల్లో 5,240 లీటర్ల సారా ధ్వంసం
42 కేసులు నమోదు, 64 మంది బైండోవర్
17 గ్రామాల్లో తయారీదారుల గుర్తింపు
34 మందికి పునరావాస చర్యలు



**బాపట్ల, జూన్ 25 ( ప్రజా జ్యోతి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ )** నాటు సారా నిర్మూలనలో బాపట్ల జిల్లా రాష్ట్రానికి ఆదర్శంగా నిలిచిందని జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి తెలిపారు. బుధవారం కలెక్టరేట్‌లో జరిగిన నవోదయం 2.0 జిల్లా స్థాయి సమీక్ష సమావేశంలో పాల్గొన్న ఆయన, ఈ సందర్భంగా రూపొందించిన అవగాహన గోడపత్రాలను ఆవిష్కరించారు. కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా యంత్రాంగం సమన్వయంతో పనిచేసి నాటు సారా నిర్మూలనలో గొప్ప ఫలితాలు సాధించింది. గ్రామ, మండల, డివిజన్, జిల్లా స్థాయిలో కమిటీలు ఏర్పాటయ్యాయి. 17 గ్రామాల్లో నాటు సారా తయారీదారులను గుర్తించి చర్యలు తీసుకున్నాం. బైండోవర్ అయిన వారిని ప్రొహిబిషన్ ఎక్సైజ్ శాఖ దత్తత తీసుకొని పర్యవేక్షిస్తోంది. ప్రజల్లో విస్తృతంగా అవగాహన కల్పించాల్సిన అవసరం ఉంది. ఎన్ఫోర్స్‌మెంట్ దాడులు నిరంతరంగా కొనసాగాలి అన్నారు. ఎక్సైజ్ శాఖ సహాయ కమిషనర్ హేమంత్ నాగరాజు మాట్లాడుతూ, గతంలో బాపట్ల, చీరాల, రేపల్లె, నగరం మండలాల్లో నాటు సారా ఉత్పత్తి ఎక్కువగా ఉండేది. ఇప్పుడు అధికారుల కృషితో పరిస్థితి పూర్తిగా అదుపులోకి వచ్చింది అని చెప్పారు. ఈ సమావేశంలో జిల్లా ప్రొహిబిషన్ ఎక్సైజ్ అధికారి వెంకటేశ్వర్లు, ఎక్సైజ్ ప్రొహిబిషన్ సీఐ గీతిక ఇతర శాఖల అధికారులు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## మున్సిపల్ ఇంజనీరింగ్ విభాగ కార్మికుల ధర్నాకు సంఘీభావం తెలిపిన టిడిపి నాయకులు



**గుంతకల్లు జూన్ 25 (ప్రజా జ్యోతి):** గత కొద్ది రోజులుగా గుంతకల్లు పట్టణం స్థానిక మున్సిపల్ కార్యాలయం ఎదుట మున్సిపల్ ఇంజనీరింగ్ విభాగ కార్మికులు సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం సమాన పని సమాన వేతనం ఇవ్వాలని,ప్రభుత్వ పథకాలకు అర్హులుగా గుర్తించాలని కోరుతూ ధర్నా చేయడం జరుగుతుంది.ఈ ధర్నాకు బుధవారం టిడిపి పట్టణ అధ్యక్షులు బండారు ఆనంద్ ఆధ్వర్యంలో టిడిపి నాయకులు సంఘీభావం తెలియజేశారు.ఈ సందర్భంగా బండారు ఆనంద్ మాట్లాడుతూ 2014 -19 తెలుగుదేశం ప్రభుత్వంలో జీతాలు పెంచడం జరిగిందని, ఆ తర్వాత వచ్చిన గత వైసీపీ ప్రభుత్వం అప్కస్ విధానం ప్రవేశ పెట్టడంతో మీ కార్మికులందరికి ప్రభుత్వ ఉద్యోగుల జాబితాలో చేర్చడంతో సంక్షేమ పథకాలు అందడం లేదని అన్నారు. అలాగే ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం విజయవాడ పర్యటనలో ఉండడంతో రాలేకపోయా రని, కార్మికులందరూ మీ సమస్యలను వారి దృష్టికి తీసుకువెళ్తే రాష్ట్ర వ్యాప్తంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకువెళ్లి చర్చించి మీ సమస్యను పరిష్కరిస్తారని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు ఆమ్లెట్ మస్తాన్ యాదవ్,ఎన్ అంజి, హనుమంతు,మహమ్మద్ గుజిరి కాజా, షేక్ ఫజలు, ఎమ్మెస్ మస్తాన్ తదితరు పాల్గొన్నారు.

# ప్రజలు మనపై బాధ్యత పెట్టారు, జాగ్రత్తగా పని చేయాలి

-మొదటిపేజీ తరువాయి

మనపై అక్రమ కేసులు పెట్టిన వారే మనకు సెల్యూట్ కొట్టారంటే అదీ ప్రజాస్వామ్య గొప్పదనం. చంద్రబాబు గారి మొండిధైర్యం మామూలుది కాదు. 1996లో రాజమండ్రి సెంట్రల్ జైలును ఆధునీకరించిన వ్యక్తి. 2014-19 మధ్య చంద్రబాబు గారు కట్టిన బ్లాక్ లోనే ఆయనను అక్రమంగా నిర్బంధించారు. జైలు నుంచి చంద్రబాబునాయుడు గారు పులిలా బయటకు వచ్చారు. అధికారంలో ఉన్నప్పుడు మనకు సెల్యూట్ లు కొడతారు. పార్టీ నేతలు కష్టకాలాన్ని మర్చిపోకూడదు. పార్టీ కోసం కంటిచూపు పోగొట్టుకున్న చెన్నుపాటి గాంధీ, మంజులారెడ్డి, అంజిరెడ్డి తాత, తోట చంద్రయ్యలే మనకు ఆదర్శనం. అధికారంలో ఉన్నా ప్రతిపక్షంలా వ్యవహరించాలి. మన సమస్యల్ని మనమే పరిష్కరించుకుందాం. అంతర్గతంగా పోరాడాలి. జగన్ రెడ్డిపై కంటే మూడు రెట్లు ఎక్కువగా పార్టీలో పోరాడా. పార్టీ ఒక్కసారి నిర్ణయం తీసుకున్న తర్వాత అందరూ కట్టుబడి ఉండాలి.

**ఈ ఏడాది నిరుద్యోగ భృతి అందిస్తాం**

దేశంలో ఏ పార్టీకి రానివిధంగా 94శాతం సీట్లు కూటమి కైవసం చేసుకుంది. ప్రజలకు మనం చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను చెప్పుకోవాలి. మెగా డీఎస్సీ ద్వారా 16వేలకు పైగా ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేస్తున్నాం. పెద్దఎత్తున కంపెనీలను తీసుకువచ్చి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నాం. ఈ ఏడాది నిరుద్యోగ భృతి మొదలుపెడుతున్నాం. భూమి కన్నా ఎక్కువ భారం మోసేది మహిళ. వారిని గౌరవించాలనేది టీడీపీ నినాదం. మహిళలను గౌరవించాలనేది ముందు మన ఇంట్లో మొదలవ్వాలి. 50శాతం పనులు మగవారు, 50శాతం పనులు ఆడవారు చేయాలని పాఠ్యాంశాల్లో పెట్టాం. జులై 5న మెగా పేరెంట్స్-టీచర్ మీటింగ్ లో తల్లుల ఆశీర్వాదం తీసుకోవాలి. ఏటా 3 సిలిండర్లు ఉచితంగా అందిస్తున్నాం. ఇప్పటి వరకు 2 కోట్ల సిలిండర్లు అందించాం. ప్రతి నాలుగు నెలలకు ఒకసారి సబ్సీడీ మొత్తాన్ని మహిళల అకౌంట్లలో జమచేస్తాం. దేశంలో ఎక్కడా ఇవ్వని విధంగా వృద్ధాప్య పెన్షన్ రూ.4వేలు, దివ్యాంగ పెన్షన్ రూ.6వేలు, పూర్తిగా అంగవైకల్యం ఉన్నవారికి రూ.15వేలు పెన్షన్ అందిస్తున్నాం.

**కూటమి ప్రభుత్వ అభివృద్ధిని జులై 2 నుంచి ఇంటింటికీ తీసుకెళ్లాలి**

కూటమి ప్రభుత్వ అభివృద్ధిని గడపగడపకు తీసుకెళ్లాలి. జులై 2 నుంచి సుపరిపాలనలో-తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా డోర్ టూ డోర్ ప్రచారం చేయాలి. పార్టీ కోసం పనిచేసిన వారికి తగిన గుర్తింపు ఇస్తాం. ఇకపై ప్రతి ఒక్కరు నియోజకవర్గ పర్యటనల్లో ముందుగా కార్యకర్తలతో సమావేశం నిర్వహించాలి. కృష్ణా యూనివర్సిటీ స్నాతకోత్సవ కార్యక్రమంలో పాల్గొనేందుకు వచ్చిన నేను అది చూసుకుని వెళ్లకుండా ముందుగా కార్యకర్తలతో సమావేశం అయ్యాను. ఇకపై నేతలందరూ నియోజకవర్గ పర్యటనల్లో కార్యకర్తలతో భేటీ కావాలి.



**వైసీపీ నేతలు ఇప్పటికీ అహంకారపూరితంగా మాట్లాడుతున్నారు**

వైసీపీ నేతలు ఇప్పటికీ అహంకారపూరితంగా మాట్లాడుతున్నారు. ప్రతిపక్ష నేత ఇప్పటికీ ప్రజలను కలుసుకోవడం లేదు. కార్యకర్తలను కలవడం లేదు. రెడ్ బుక్ పేరు చెబితేనే ఒకరికి గుండెపోటు వచ్చింది, మరొకరికి బాత్ రూమ్ లో జారి చేయి విరిగింది. మేం చట్టప్రకారం ముందుకు వెళ్తున్నాం. పార్టీ నేతలు, కార్యకర్తలకు అహంకారం వద్దు. సౌమ్యంగా ఉండాలి. అందరికీ అందుబాటులో ఉండాలి. ప్రజలు మనపై బాధ్యత పెట్టారు. ఒళ్లు దగ్గర పెట్టుకుని పనిచేయాలి. కష్టపడి ప్రజల సమస్యలను పరిష్కరించాలి.

**ఏపీలో డబుల్ ఇంజన్ సర్కార్ నడుస్తోంది**

ఏపీలో డబుల్ ఇంజన్ సర్కార్ నడుస్తోంది. కేంద్ర సహకారం వల్లే మనం ముందుకు వెళ్లగలుగుతున్నాం. ఏపీ అన్ని కోరికలను ప్రధాని నరేంద్ర మోదీ గారు తీరుస్తున్నారు. ప్రపంచ యోగా దినోత్సవం సందర్భంగా విశాఖలో 3 లక్షల మంది యోగసనాలతో గిన్నీస్ బుక్ రికార్డ్ సృష్టించి మోదీ గారికి కానుకగా ఇచ్చాం. కూటమి పార్టీలు కలిసికట్టుగా పనిచేస్తాయి. కూటని బలోపేతం చేద్దాం. ప్రభుత్వం, పార్టీ జోడెద్దుల బండి. రెండింటినీ నడిపేందుకు కష్టపడి పనిచేస్తున్నామన్నారు. మాటల్లో కాకుండా చేతల్లో కార్యకర్తలను గౌరవిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మంత్రి కొల్లు రవీంద్రతో పాటు మచిలీపట్నం పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు, ఆర్టీసీ ఛైర్మన్ కొనకళ్ల నారాయణ, జిల్లా ఇంఛార్జ్ మంత్రి వాసంశెట్టి సుభాష్, జోనల్ ఇంఛార్జ్ మంతెన సత్యనారాయణ రాజు, మాజీ డిప్యూటీ స్పీకర్ బూరగడ్డ వేదవ్యాస్, నియోజకవర్గ పరిశీలకులు ఎల్. సాయిరాం ప్రసాద్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# 'రీకాలింగ్ చంద్రబాబూస్ మ్యానిఫెస్టో'..

-మొదటిపేజీ తరువాయి

ప్రభుత్వంపై వ్యతిరేకత ఈ స్థాయిలో గతంలో ఏనాడూ లేదు. అంత తక్కువ కాలంలోనే ఇంత దారుణమైన ప్రజా వ్యతిరేకత కనిపిస్తోందని అన్నారాయన. చంద్రబాబునాయుడు.. ఈ వ్యతిరేకత మధ్య, ప్రజలకు మంచి చేయాల్సింది పోయి, ప్రజలను తప్పు దోవ పట్టించాలని చూస్తున్నారు. అందుకే ఈరోజు రాష్ట్రంలో డైవర్షన్ పాలిటిక్స్‌తో పాటు, అణిచివేత చూస్తున్నాం. రెడ్‌బుక్ పాలన చూస్తున్నాం. గత వైయస్సార్‌సీపీ ప్రభుత్వం, ప్రస్తుత ప్రభుత్వం మధ్య స్పష్టంగా తేడా కనిపిస్తోంది. మన 5 ఏళ్ల పాలనలో వివక్ష లేకుండా పథకాలు అందించాం. పార్టీ చూడకుండా మంచి చేశాం. అదే ఈ ఏడాది కాలంలో కూటమి ప్రభుత్వంలో కనిపిస్తోంది ఏమిటంటే, కేవలం రెడ్‌బుక్ రాజ్యాంగం అమలు చేస్తూ, విచ్చలవిడిగా అన్యాయాలు కనిపిస్తున్నాయి.



**అన్ని వ్యవస్థలు విధ్వంసం**

మన ప్రభుత్వంలో ఎప్పుడూ చూడని విధంగా విద్య, వైద్యం, వ్యవసాయంలో విప్లవాత్మక మార్పులతో పాటు, పాలనలో పూర్తి పారదర్శకత చూపాం. దిశ యాప్ ద్వారా మహిళలకు రక్షణ కల్పించాం. ఇలా ఎన్నో మార్పులు చూశాం. కానీ చంద్రబాబు ఈ ఏడాది పాలనలో మోసం, దగా తప్ప ఏమీ లేదు. ఎన్నికల ముందు ఇచ్చిన ఏ ఒక్క హామీ కూడా నిలబెట్టుకోలేదు. ఈ ప్రభుత్వం వచ్చి ఏడాది పూర్తవుతుంది.

**రీకాలింగ్ చంద్రబాబూస్ మ్యానిఫెస్టో.. ఉద్దేశమిదే**

ఏడాది పాలనలో చంద్రబాబు వల్ల ప్రతి కుటుంబానికి జరిగిన నష్టం ఎంత? ఈ ఏడాది కూడా పథకాలు లేవు కాబట్టి, ఇంకా ఎంత నష్టం జరుగుతోంది. మరోవైపు మన ప్రభుత్వం ఉండి ఉంటే, ఎంతెంత ప్రయోజనాలు అనేది చెప్పాలి. చంద్రబాబు మోసాలపై ప్రజలను చైతన్యం చేయాలి. చంద్రబాబు తానిచ్చిన హామీల రిబ్బన్ కూడా కట్ చేయకుండా, అన్నీ అమలు చేశామని చెబుతున్నాడు. ఎవరైనా ప్రశ్నిస్తే, నాలుక మందం అంటున్నాడు. ఈరోజు ఇక్కడ ఒక కార్యక్రమం ప్రారంభం. చంద్రబాబు మ్యానిఫెస్టోలో ఏం చెప్పాడు? ఇప్పుడు ఎలా మోసం చేస్తున్నాడు? అన్నింటిపై గ్రామ గ్రామాన, తీసుకుపోయేదే ఈ కార్యక్రమం. దీని పేరు.. 'రీకాలింగ్ చంద్రబాబూస్ మ్యానిఫెస్టో' అదే తెలుగులో.. 'చంద్రబాబు మ్యానిఫెస్టోను గుర్తుకు తెస్తూ..'

**చంద్రబాబు హామీలు. బాండ్లు**

ఎన్నికల ముందు చంద్రబాబు ఏమన్నాడు? జగన్ చేస్తున్నవే కాకుండా. అంతకు మించి ఇస్తానన్నాడు. జగన్‌కన్నా ఎక్కువ చేస్తానన్నాడు. %-% ఆ మాటలు చెప్పడమే కాకుండా, ప్రతి ఇంటికి తన నాయకులు, కార్యకర్తలను పంపించి.. ఆ కుటుంబం వద్దనే వారు కూర్చుని, మిస్డ్ కాల్ ఇప్పించారు. దాంతో ఓటీపీ వచ్చింది. దాన్ని ఎంటర్ చేయగానే, ఆ కుటుంబంలో ఎవరెవరికి ఏ పథకం వర్తిస్తుంది. దాని వల్ల ఎంతెంత వస్తుంది? అన్న వివరాలతో బాండ్ వస్తుంది.

చంద్రబాబు మోసాలను క్యూఆర్ కోడ్ రూపంలో ఇంటింటికీ చేర్చాలి

దానిపై ఏమని ఉంటుంది అంటే..

చంద్రబాబునాయుడు అనే నేను, మన రాష్ట్ర ప్రజలు నాపై పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని, త్రికరణ శుద్ధిగా ప్రతిజ్ఞ చేస్తున్నాను. అంటూ ఆయన, పవన్‌కళ్యాణ్ ఇద్దరూ సంతకం చేశారు. ఇంకా ఏయే పథకాల ద్వారా ఆ ఇంటికి ఎంతెంత వస్తుంది.. అంటూ పథకాలు వివరించారు. తల్లికి వందనం కింద ఇంత, అన్నదాతా సుఖీభవ, ఆడబిడ్డ నిధి, నిరుద్యోగ భృతి.. ఈ పథకాల కింద మీరు అర్హులయ్యారు. మీకు 2024 జూన్ నుంచే ఆ మొత్తం అందుతుంది.

**ప్రలోభాలు. పచ్చి మోసం**

ఏపీ ప్రజలకు ఇలా బాండ్లు ఇచ్చి, ప్రలోభాలు పెట్టి, చంద్రబాబు అండ్ కో పచ్చి మోసం చేశారు. అవన్నీ ఇప్పుడు ప్రజల్లో ప్రస్తావిస్తున్నాం. అందుకే ప్రజలంతా డిమాండ్ చేయాలి. మాకు జూన్ 2024 నుంచి ఇస్తామన్నావు. కానీ ఇవ్వలేదు. మాకు ఇంత బాకీ ఉన్నావు. మరి ఈ ఏడాది ఎప్పుడిస్తున్నావు? అంటూ ప్రజలు చంద్రబాబును నిలదీయాలి. అడగాలి.

**ఇవన్నీ ఎగ్గొట్టారు**

ఒకవైపు అన్ని పథకాలు ఎగ్గొట్టిన చంద్రబాబు, మరోవైపు ఫీజు రీయింబర్స్‌మెంట్ కూడా ఇవ్వడం లేదు. ప్రతి త్రైమాసికానికి ఇవ్వాల్సిన ఫీజు రీయింబర్స్‌మెంట్. ఆరు త్రైమాసికాలు పెండింగ్. అలా రూ.700 కోట్ల చొప్పున మొత్తం రూ.4200 కోట్లు. కానీ ఇచ్చింది కేవలం రూ.750 కోట్లు. మరోవైపు వసతి దీవెన కింద ఏటా రూ.1100 చొప్పున రెండేళ్లకు రూ.2,200 కోట్లు. పెండింగ్. ఆరోగ్యశ్రీ. నెలకు రూ.300 కోట్లు. అలా ఏడాదికి రూ.3,600 కోట్లు బకాయిలు. దీంతో నిరుపేదలకు పథకంలో వైద్య సేవలు అందడం లేదు. ఆరోగ్య ఆసరా లేనే లేదు. చేయూత, ఆసరా.. ఇలా ఏ పథకం లేదు. వ్యవసాయం తిరోగమనం. ఎక్కడా పంటలకు కనీస గిట్టుబాటు ధర లేదు. ఆర్బీకేలు నిర్వీర్యం అయిపోయాయి. ఉచిత పంటల బీమా లేదు. ఇన్‌పుట్ సబ్సిడీ లేనే లేదు.

**ఐదు వారాల కార్యక్రమం**

వీటన్నింటి మధ్య.. మనం రీకాలింగ్ చంద్రబాబు మ్యానిఫెస్టో కార్యక్రమం మొదలు పెడుతున్నాం. ఈ కార్యక్రమాన్ని 5 వారాలు చేద్దాం. తొలుత పార్టీ రీజినల్ కోఆర్డినేటర్లు. పార్టీ జిల్లా అధ్యక్షులు పాల్గొంటారు. వీళ్లు క్యూఆర్ కోడ్ స్కాన్ చేస్తారు. ఆ తర్వాత రెండు బటన్లు నొక్కితే, చంద్రబాబు మ్యానిఫెస్టో, బాండ్లు వస్తాయి. మరో బటన్ నొక్కితే, ఒక్కో కుటుంబం ఎంతెంత నష్టపోయిందో వస్తుంది. ఆ వివరాలను తెలియజేయాల్సి ఉంటుంది. రెండో దశలో నియోజకవర్గ స్థాయిలో, మూడో దశలో మండల స్థాయిలో క్యూఆర్ కోడ్ ఆవిష్కరణ. ఆ స్థాయి నాయకుల ప్రెస్‌కాన్ఫరెన్స్ నిర్వహిస్తారు. నాలుగో దశలో గ్రామస్థాయిలో క్యూఆర్ కోడ్ స్కాన్ చేయాలి. అందరికీ అర్థమయ్యేలా వివరించాలి. ఇందులో గ్రామ కమిటీలను ఇన్‌వాల్వ్ చేయాలి. ఈ ప్రక్రియ కొనసాగుతున్నప్పుడే ఎక్కడైనా మండల, గ్రామ కమిటీల ఏర్పాటు పూర్తి కాకపోతే.. దాన్నీ పూర్తి చేయాలి. 5 వారాల ఈ కార్యక్రమం జరిగే నాటికి గ్రామస్థాయిలో కూడా అన్ని కమిటీల ఏర్పాటు పూర్తి కావాలి. చంద్రబాబు పచ్చి మోసాలు ప్రజలకు వివరించడమే మన ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం. క్యూఆర్ కోడ్ స్కాన్ చేయగానే.. ప్రజాగళం. సూపర్‌సిక్స్, సూపర్ సెవెన్ హామీలు వస్తాయి. అంతే కాకుండా చంద్రబాబు చేసిన దగా, పచ్చి మోసం వివరాలు కూడా వస్తాయి. గత ఏడాది ఇవ్వకుండా ఎగ్గొట్టింది ఎంత? ఇక ఈ ఏడాది రావాల్సిన మొత్తం ఎంత? అనేది కూడా తెలుస్తుంది. అన్ని పథకాల ద్వారా ఆ ఇంటికి (పథకాల వారీగా) నెలకు ఎంతెంత చొప్పున, ఏడాదికి ఎంత వస్తుంది?. అలా 5 ఏళ్లలో ఆ ఇంటికి మొత్తం ఎంత నగదు అందుతుంది.. అని చెబుతూ సంతకాలు చేసి మరీ ప్రతి ఇంటికి బాండ్ పంపారు. కానీ ఒక్క రూపాయి కూడా అందలేదు. ఆ బాండ్ల మీద చంద్రబాబు, పవన్‌కళ్యాణ్ ఫోటోలతో పాటు, వాటిపై పార్టీ నాయకుల సంతకాలు పెట్టి, ఇంటింటా పంచారు. అవన్నీ రెడీగా పెట్టుకొండి. మీ ఇంటికి టీడీపీ నాయకులు రాగానే నిలదీయాలి. గత ఏడాది నుంచి ఇంత బాకీ. ఈ ఏడాది ఇంకా ఎంత రావాలి అనేది తెలియజేయాలి. ఇవే కాకుండా, చంద్రబాబు గత ఎన్నికల్లో ఏం చెప్పారు? పథకాల వారీగా వివరిస్తూ.. వాస్తవానికి ఇప్పుడు ఏం చేస్తున్నారు?. తల్లికి వందనం మొదలు ఉచిత బస్సు వరకు అన్నీ నేను మాట్లాడిన మాటలు.. పక్కనే చంద్రబాబునాయుడివి నాటి మాటలు చూపుతూ.. సూటిగా ప్రశ్నించేలా ఈ కార్యక్రమం ఉంటుంది.

**ప్రజలతో మమేకం కావాలి**

ఏడాది గడిచింది. హనీమూన్ పీరియడ్ ముగిసింది. ఇక నుంచి యుద్ధం చేయాల్సిందే. కాబట్టి అందరినీ కలుపుకుపోవాలి. ప్రజలకు అందుబాటులో ఉండాలి. ఇది ఎమ్మెల్యే అభ్యర్థులకు చాలా కీలకం. ప్రజా సమస్యలు తెలుసుకోవాలి. వారికి అందుబాటులో ఉండాలి. ప్రజల సమస్యలపై పోరాడాలి. అప్పుడే మనం సత్తా చూపగలం.

**ఇది రాక్షస రాజ్యం. అందుకే..**

ప్రజా సమస్యలపై మనం పోరాడాలి. వారితో మమేకం కావాలి. ఎందుకంటే ఇది రాక్షస రాజ్యం. ప్రజలకు సమస్యలు పరిష్కారం కావడం లేదు. కలెక్టర్ల దగ్గరకు పోయినా, ప్రయోజనం ఉండడం లేదు. కాబట్టి, మనం ప్రతి చోటా, ప్రతి క్షణం ప్రజలతో మమేకం కావాలి. వారి సమస్యల పరిష్కారం కోసం చొరవ చూపాలి. కృషి చేయాలి. చివరగా.. ఈనెల 4న 'వెన్నుపోటు దినం' బాగా చేశారు. మీ అందరికీ నా అభినందనలు. మొన్నటి యువతపోరు చాలా చోట్ల బాగా జరిగింది. వారందరికీ కూడా నా అభినందనలు అని వైఎస్ జగన్ కేడర్‌ను ఉద్దేశించి అన్నారు. ఈ సమావేశంలో పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, పార్లమెంటు, అసెంబ్లీ నియోజకవర్గాల సమన్వయకర్తలు, పార్లమెంటు నియోజకవర్గాల పరిశీలకులు, జిల్లా పార్టీ అధ్యక్షులతో పాటు, పార్టీ రీజినల్ కో%-%ఆర్డినేటర్లు హాజరయ్యారు.

## అంగన్‌వాడీలకు ప్రీ-స్కూల్ పాఠ్యపుస్తకాల పంపిణీ

ఎమ్మెల్యే నరేంద్ర వర్మ రాజు




**బాపట్ల, జూన్ 25 ( ప్రజా జ్యోతి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ )** పిల్లలకు విద్యారంగంలో పటిష్టమైన పునాది వేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న ప్రీ-స్కూల్ విద్యా కార్యక్రమంలో భాగంగా అంగన్‌వాడీ కేంద్రాలకు అవసరమైన పాఠ్య పుస్తకాలను పంపిణీ చేశారు. బాపట్ల పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో, బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు 3ం (పీపి1), 4ం (పీపి2) విద్యార్థుల కోసం రూపొందించిన పాఠ్య పుస్తకాలు, నవచేతన, ఆధార్‌శీల పుస్తకాలను అంగన్‌వాడీ కార్యకర్తలకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పిల్లల అభివృద్ధికి తొలి దశ విద్య అత్యంత కీలకం. తల్లిదండ్రులు, అంగన్‌వాడీ కార్యకర్తలు చేతుల మీదుగా పిల్లలకు మంచి పునాది వేయగలిగితే, వారి భవిష్యత్తు వెలుగులు నిండినదిగా మారుతుంది. రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిన ప్రీ-స్కూల్ కార్యక్రమం బాలల భవిష్యత్తును తీర్చిదిద్దే దిశగా గొప్ప అడుగు,అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఐసిడీఎస్ బాపట్ల ప్రాజెక్టు అధికారి ఎన్. లక్ష్మీ పార్వతి, సూపర్వైజర్లు, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు..

## క్షయ నియంత్రణకు 100 రోజుల ప్రత్యేక డ్రైవ్



**బాపట్ల, జూన్ 25 ( ప్రజా జ్యోతి జిల్లా స్టాఫ్ రిపోర్టర్)** క్షయ(టిబి) రహిత భారతదేశ లక్ష్యాన్ని సాధించేందుకు 100 రోజుల ప్రత్యేక ప్రచారం చేపట్టాలని నేషనల్ హెల్త్ మిషన్ అదనపు కార్యదర్శి ఆరాధనా పట్నాయక్ అన్ని జిల్లా కలెక్టర్లను వీడియో కాన్ఫరెన్స్‌లో ఆదేశించారు. ఈ ప్రచారం జూన్ 2 నుంచి ప్రారంభమైందని, అనుమానితులను వెంటనే పోర్టబుల్ ఎక్స్‌రే, నాక్ పరీక్షలతో పరీక్షించి ఆరు నెలల మందులు, నిక్షయ పోషణ యోజన ద్వారా పౌష్టికాహారం అందించాలని సూచించారు. మైనింగ్ ఏరియా, పట్టణ మురికివాడలు, గిరిజన ప్రాంతాలను లక్ష్యంగా 23 శాఖలు పనిచేయాలని తెలిపారు. జిల్లాలో టిబికి అధికంగా గురయ్యే పరిస్థితిలో ఉన్న (బలహీన వర్గాల) 3,42,965 మందిని గుర్తించామని జిల్లా కలెక్టర్ వెంకట మురళి తెలిపారు. ఇప్పటివరకు 15,985 మందిని స్క్రీనింగ్ చేసి 39 మందికి టిబి నిర్ధారణ జరిగినట్లు సమావేశంలో వివరించారు. టిబి రోగుల దత్తతకై నిశ్చయ మిత్ర ద్వారా ఒక్క రోగికి నెలకు 700 విలువైన పౌష్టికాహారం ఆరు నెలలపాటు (మొత్తం 4,200) అందిస్తారని వ్యాఖ్యానించారు. డాక్టర్ ఎస్. విజయమ్మ (డీఎంహెచ్ఓ) సహా వైద్యారోగ్య శాఖ అధికారులు, ఇతర విభాగాల ప్రతినిధులు వీసీ లో పాల్గొన్నారు

## ఆ రెండు అరాచకాలు దేశ ప్రజలకు కేస్ స్టడీస్

-మొదటిపేజీ తరువాయి

దిశగా వేసిన తొలిడుగుకు ప్రధాని మోదీ సహకరించారని చంద్రబాబు తెలిపారు. ప్రజాస్వామ్య పరిరక్షణకు అంబేడ్కర్ అందించిన పదునైన ఆయుధం ఓటు హక్కు అని తెలిపిన చంద్రబాబు, మంచి రోజులతో పాటు చీకటి రోజుల్నీ గుర్తుపెట్టుకుంటేనే మంచి-చెడును బేరీజు వేయగలమన్నారు. మంచి చెడుల వ్యత్యాసంపై ప్రజల్ని చైతన్య పరిచేందుకు సంవిధాన్ హత్య దివాస్ కార్యక్రమానికి మోదీ శ్రీకారం చుట్టారని చెప్పారు. దేశ చరిత్రలో అతిపెద్ద చీకటి రోజు జూన్ 25 ఎమర్జెన్సీ విధించిన రోజు అని చెప్పిన బాబు, నాడు ఎమర్జెన్సీతో ప్రజాస్వామ్య హక్కుల్ని కాలరాశారన్నారు. రాజ్యాంగ మూలాలను మర్చిపోకుండా ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని అన్నారు. నాడు ఎన్టీఆర్ ప్రభుత్వాన్ని ఇందిరాగాంధీ కూలదోస్తే, తిరిగి గద్దెనెక్కటం ప్రజాస్వామ్య విజయం అని చంద్రబాబు స్పష్టం చేశారు.

## 2019 నుంచి ఏపీలో ఎమర్జెన్సీ పాలనే నడిచింది

-మొదటిపేజీ తరువాయి

మీడియాతో మాట్లాడారు. జగన్ పల్నాడు జిల్లా పర్యటనతో ముగ్గురు ప్రాణాలను తీశారని ఫైర్ అయ్యారు. అంబులెన్స్ సైరన్ వినిపిస్తే చిన్న పిల్లలు కూడా పక్కకు తప్పుకుంటారని.. కానీ జగన్ తన కాన్వాయ్‌ని రోడ్డు మీదనే ఉంచడంతో అన్యాయంగా ఓ యువకుడు ప్రాణం కోల్పోవాల్సి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. జగన్ ప్రచార పిచ్చితో మధు అనే యువకుడి ప్రాణం పోయిందని అన్నారు. ఆ రోజు అంబులెన్స్‌కు దారి ఇచ్చి ఉంటే మధు బతికేవారని తెలిపారు హోం మంత్రి అనిత.

**ప్రాణాలు తీస్తుంటే ఊరుకోవాలా..**

పోలీసుల సూచనలు సైతం పెడచెవిన పెట్టి మరీ మనుషుల ప్రాణాలు తీస్తుంటే ఊరుకోవాలా అని హోం మంత్రి అనిత ప్రశ్నించారు. మైండ్ గేమ్‌లతో వైసీపీ మూకలు చేస్తున్న కుట్రలపై ప్రజలను అప్రమత్తం చేయాల్సిన బాధ్యత తమపై ఉందని చెప్పారు. జగన్ తాలూకూ సైకో నైజాన్ని ప్రజలు అర్థం చేసుకోవాలని సూచించారు. విధ్వంసం, విద్వేషానికి బ్రా%శీ%డ్ అంబాసిడర్ జగన్ అని ఆరోపించారు. ఎక్కడ ఎవరూ చనిపోతారా అని ఎదురు చూస్తున్న ఆయన స్వభావం అందరికీ అర్థమవుతోందని చెప్పుకొచ్చారు హోం మంత్రి అనిత.

**విధ్వంసాలను రెచ్చగొడుతున్నారు...**

ఎమర్జెన్సీ విధించిన రోజునే జగన్ ప్రజావేదిక కూల్చారని హోం మంత్రి అనిత మండిపడ్డారు. విధ్వంసాలను మళ్లీ రెచ్చగొట్టేందుకు జగన్ సిద్ధమవుతున్నారని ధ్వజమెత్తారు. 2019 నుంచి రాష్ట్రంలో ఎమర్జెన్సీ పాలనే నడిచిందని ఆక్షేపించారు. ఇప్పుడు నీతులు చెబుతున్న జగన్‌కు గత ఐదేళ్ల విధ్వంసాన్ని అతనికే గుర్తు చేయాలని అన్నారు. నోటి పారుదల శాఖ నుంచి అంబటి రాంబాబు ఇంకా బయటకు రానట్లున్నారని హోంమంత్రి వంగలపూడి అనిత ఎద్దేవా చేశారు.

**గంజాయిపై ఉక్కుపాదం..**

అంతకుముందు... సీఎం చంద్రబాబు గుంటూరు పర్యటన ఏర్పాట్లను హోం మంత్రి అనిత, ఎమ్మెల్యేలు నసీర్, మాధవి పరిశీలించారు. ఇన్నర్ రింగ్ రోడ్డులోని శ్రీ కన్వెన్షన్‌లో హెలీప్యాడ్ వద్ద ఏర్పాట్లు ఎలా జరుగుతున్నాయో అధికారులను అడిగి తెలుసుకున్నారు హోం మంత్రి అనిత. గంజాయిపై తమ ప్రభుత్వం ఉక్కుపాదం మోపుతోందని అన్నారు. ఈగల్ టీం ఏర్పాటు చేసి గంజాయి రవాణా, కొనుగోలుని అడ్డుకుంటున్నామని తెలిపారు. గుంటూరులో రెండు రోజుల పాటు సీఎం చంద్రబాబు పర్యటిస్తారని చెప్పారు హోం మంత్రి అనిత. ఈ సందర్భంగా 26, 27వ తేదీల్లో గుంటూరులో సీఎం చంద్రబాబు పర్యటిస్తారని హోం మంత్రి వంగలపూడి అనిత తెలిపారు. 26వ తేదీన యాంటీ నార్కోటిక్ డే కార్యక్రమంలో ముఖ్యమంత్రి పాల్గొంటారని వెల్లడించారు. శ్రీ కన్వెన్షన్‌లో యువత, విద్యార్థులతో మాదక ద్రవ్యాల వినియోగంపై జరిగే నష్టాల గురించి సమావేశం జరుగుతుందని తెలిపారు. గురువారం ఫీవర్ ఆస్పత్రి నుంచి చిల్లీస్ సెంటర్ వరకు యాంటీ నార్కోటిక్ ర్యాలీ నిర్వహిస్తున్నామని హోం మంత్రి వంగలపూడి అనిత పేర్కొన్నారు.

# జగన్ కి మానవత్వం లేదు.. బాధ్యత జగన్ ది అంత రాజకీయ ఉన్మాదమే

: నియోజకవర్గ జనసేన సమన్వయకర్త వాసగిరి మణికంఠ

**గుంతకల్లు జూన్ 25 (ప్రజా జ్యోతి):** మానవత్వం లేదు...బాధ్యతా లేదు... జగన్ ది అంతా రాజకీయ ఉన్మాదమేనని గుంతకల్లు నియోజక వర్గం జనసేన పార్టీ సమన్వయకర్త వాసగిరి మణికంఠ అన్నారు. బుధవారం పట్టణంలోని కసాపురం రోడ్డు స్థానిక వాసగిరి మణికంఠ జనసేన పార్టీ క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ జనసేన శ్రేణులతో కలిసి వాసగిరి మణికంఠ పాత్రికేయుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వాసగిరి మణికంఠ మరియు జనసేన నాయకులు మాట్లాడుతూ రాజకీయాలంటే ప్రజల కోసం పని చేస్తూ ఆదర్శంగా ఉండాలి.ప్రజలకు అండగా ఉండాలి,వారి జీవన విధానా నికి భరోసా,భద్రతను ఇవ్వాలి. ప్రజా జీవితంలో ఉన్నవాళ్లు, ఉన్నత స్థానంలో పనిచేసిన వాళు మరింత బాధ్యతగా, జాగ్రత్తగా ఉండాలి.జగన్ పల్నాడు పర్యటనలో సింగయ్య కారు కింద పడిన పట్టించుకోలేదు... స్వయానా వాహనంపై ఉండి ఘటన తెలిసి కూడా జగన్ కారు దిగి స్పందించలేదు.ప్రమాదంలో కార్యకర్త చనిపోయాడని తెలిసి కనీసం మానవత్వం చూపలేదు.తన పర్యటనలో తన నిర్లక్ష్యం కారణంగా ఇద్దరు చనిపోతే... కనీసం జగన్ సంతాపం తెలుపలేదు. పరామర్శ చేయలేదు. బెట్టింగు,బ్లేడ్ బ్యాచ్ ల పరామర్శకు యాత్రలు చేసిన జగన్ తన కారణంగా సొంత పార్టీ కార్యకర్తలు చనిపోతే కనీసం స్పందించలేదు. ఇదేనా మానవత్వం? పైగా కనికరం లేకుండా ముళ్ళ పొదల్లోకి లాగి పడేసి నవ్వుకుంటూ జేజేలు కొట్టించుకుంటూ వెళ్లిపోయాడు... మీరు అసలు మనిషివేనా జగన్ రెడ్డి ? ఇలాంటి వాళ్లు రాజకీయాలకు అర్హులా? ప్రజలే నిర్ణయించు కోవాలి...తన ప్రచార మోజులో తన కారుతో ఒక దళితుడి తలను తొక్కుకుంటూ నిర్దాక్ష ణంగా జరిగిన ఘటనపై స్పందించని ఘోరమైన మనస్తత్వం ఉన్న వ్యక్తి. సకాలంలో వైద్యం అంది ఉంటే ఆ వృద్ధుడు బ్రతికేవాడు... ఇది జగన్ చేసిన హత్య కాక మరేమిటి? ఒక మాజీ సీఎం రఫా, రఫా నరికేస్తాం అన్న మాటలను సమర్థిస్తారా? పైగా వారు చెప్పింది తప్పు కాదు అంటారా? క్రూరత్వం తప్ప జగన్ లో మానవత్వం లేదు. విద్వేషం,విధ్వంసమే అజెండా గా పనిచేస్తున్నారు.ప్రతిపక్షం లో ఉన్న వాళ్ళు నిర్ణయాత్మ కంగా ప్రశ్నిస్తూ ప్రభుత్వానికి సలహాలు సూచనలే ఇవ్వాలి తప్ప ఉన్మాద చర్యలకు పాల్పడకూడదని ముఖ్యంగా అధికారంలో ఉన్న ప్రతిపక్షంలో ఉన్న నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలు పరిష్కారానికి పని చేసే వాడే నిజమైన నాయకుడు అని అలాంటి ఆలోచన విధానంతోనే మా నాయకుడు కొణిదెల పవన్ కళ్యాణ్ ముందుకు వెళ్తున్నార న్నారు.భరతజాతి ముద్దుబిడ్డ భారత ప్రధాని నరేంద్ర మోడీ అద్భుత సహకారంతో 2024 స్వర్ణాంధ్రప్రదేశ్ దిశగా కూటమి ప్రభుత్వం.రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మరియు ఉప ముఖ్యమంత్రి వర్యులు కొణిదెల పవన్ కళ్యాణ్



సారధ్యంలో స్థానికంగా గుంతకల్లు నియోజకవర్గంలో శాసన సభ్యులు గుమ్మనూరు జయరాం ప్రోత్బలంతో ప్రజలందరి ఆశీర్వాదంతో నియోజకవర్గ వ్యాప్తంగా అభివృద్ధి దిశగా ముందుకు వెళ్తున్నామని నాయకులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ గుంతకల్లు పట్టణ అధ్యక్షులు బండి శేఖర్, గుత్తి మండల,పట్టణ అధ్యక్షులు పోతురాజుల చిన్న వెంకటేశులు,పాటిల్ సురేష్, జిల్లా ప్రోగ్రామింగ్ కమిటీ మెంబర్ పవర్ శేఖర్, గుంతకల్లు చిరంజీవి యువత అధ్యక్షుడు పాండు కుమార్, నియోజకవర్గం సీనియర్ నాయకులు బోయగడ్డ బ్రహ్మయ్య,ఆటో రామకృష్ణ, కోటేశ్వరరావు, పామయ్య, ధనరాజ్, గాజుల రాఘవేంద్ర, ఆఖండ్ భాష,అశ్వ నాగప్ప, ఓబులేసు,దాదు,విజయ్ కుమార్,అమర్,నాగేంద్ర,అనిల్,షమ్మీ,ఈరన్న,శ్రీకృష్ణ శివ తదితరులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వములో మహిళలకు ఉజ్వల భవిష్యత్తు...... ఆంధ్ర ప్రదేశ్ మార్క్ ఫెడ్ డైరెక్టర్ రామకృష్ణ నాయుడు .

బూర్జ (ప్రజా జ్యోతి) కూటమి ప్రభుత్వంలో మహిళలకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని ఆంధ్రప్రదేశ్ మార్క్ ఫెడ్ డైరెక్టర్ ఆనెపు రామకృష్ణ నాయుడు అన్నారు. బుధవారం బూర్జ వెలుగు కార్యాలయంలో మహిళా మండల సమాఖ్య



ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అనంతరం కూరగాయల విత్తనాలు రాయితీపై అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మహిళలకు అన్ని రంగాలలోనూ ముందంజలో ఉంచడానికి అనేకమైన పథకాలు అందించి ఆదుకుంటున్నారన్నారు. భవిష్యత్తులో కూడా మరిన్ని పథకాలు మహిళలకు అందించడానికి ప్రణాళిక సిద్ధం చేశారన్నారు. చీకటిలో ఉన్న కుటుంబాలను వెలుగులోకి తీసుకురావాలంటే అది ఒక్క మహిళల కే సాధ్యమవుతుందని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వెలుగు ఏ.పి.ఎం బాబూరావు, మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు ఇందుమతి, ఎల్ సి గంగు రామచంద్ర రావు స్త్రీనిధి మేనేజర్ ఉదయకిరణ్ ఏపీ పేట సర్పంచ్ కొరికాన వెంకట శివ సాయి సీతారామ రాజు, సీసీలు, వివో ఏలు సిబ్బంది పాల్గొన్నారు.

## అనంతపురం పార్లమెంట్ ఆర్గనైజింగ్ సెక్రటరీగా ఇల్లూరు రామంజినేయులు



**గార్లదిన్నె జూన్ 25 ప్రజా జ్యోతి న్యూస్:** తెలుగుదేశం పార్టీ సంస్థాగత ఎన్నికల ఉరవకొండ నియోజకవర్గం బెలుగుప్ప మండల పరిశీలకునుగా అనంతపురం పార్లమెంట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ ఇల్లూరు రామాంజనేయులుని నియమించినట్లు తెలుగుదేశం పార్టీ ఒక ప్రకటనలో తెలియజేసింది ఈ సందర్భంగా అనంతపురం పార్లమెంట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ ఇల్లూరు రామాంజనేయులు మాట్లాడుతూ ఉరవకొండ నియోజకవర్గం బెలుగుప్ప మండల తెలుగుదేశం పార్టీ సంస్థగత పరిశీలకుడిగా నన్ను నియమించినందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఐటి మరియు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్, సింగనమల శాసనసభ్యురాలు బండారు శ్రావణి శ్రీ, అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ ,ఎ డి సి సి బ్యాంక్ చైర్మన్ ముంటిమడుగు కేశవరెడ్డి కి కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు ఆయన ఒక ప్రకటనలో తెలియజేశారు....

# శక్తి యాప్, తో మహిళలకు భద్రతా

ఎస్ఐ అనిత
పాఠశాల విద్యార్థినుల్లో అవగాహన
పెంపునకు శక్తి బృందం చొరవ

**బాపట్ల, జూన్ 23 (ప్రజా జ్యోతి జిల్లా స్టాఫ్ రిపోర్టర్)** బాపట్ల మండలం పూండ్ల గ్రామంలోని జెడ్పీ హైస్కూల్లో శక్తి యాప్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. జిల్లా ఎస్పీ తుషార్ డూడీ ఆదేశాలతో, శక్తి హెడ్క్వార్టర్స్ టీం ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో మహిళా ఎస్ఐ ఎం. అనిత ముఖ్యంగా పాల్గొని విద్యార్థినులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఎస్ఐ అనిత మాట్లాడుతూ అత్యవసర పరిస్థితుల్లో పోలీసు సహాయం కోసం 'శక్తి యాప్' అత్యంత ప్రభావవంతమైన సాధనంగా ఉపయోగపడుతుంది, అని పేర్కొన్నారు. విద్యార్థినులందరూ తమ మొబైల్ ఫోన్లలో ఈ యాప్‌ను తప్పక ఇన్‌స్టాల్ చేసుకోవాలన్నారుతదుపరి, తక్షణ సహాయానికి 79934 85111 అనే శక్తి వాట్సాప్ నంబర్





ద్వారా సందేశం లేదా వీడియో కాల్ చేయవచ్చని తెలియజేశారు. దీనివల్ల కమాండ్ కంట్రోల్ సెంటర్ నుంచి వెంటనే స్పందన లభిస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో శక్తి బృందానికి చెందిన పోలీస్ అధికారులు ఏఎస్ఐ రాజ్యలక్ష్మి, వేణుబాబు, ముని బాబు, జానకి, అలాగే పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు.

# అమ్మవారి పండుగలో అధికారుల పాత్ర అత్యంత కీలకం



పండుగ నిర్వాహణలో వారి సేవలు వెలకట్టలేనివి
ప్రతీ ఒక్క శాఖ విస్తృతంగా కృషి చేశారు
సేవలకు గుర్తింపుగా అధికారులకు ఘన సన్మానం
వివిధ శాఖల అధికారులను వైభవంగా సన్మానించిన అమ్మవారి పండుగ కమిటీ సభ్యులు



**పొందూరు, ప్రజా జ్యోతి న్యూస్ :** 15 ఏళ్ల తర్వాత పొందూరు తో పాటు ఏడు గ్రామాలలో దిగ్విజయంగా జరిగిన శ్రీ పొందూరు పైడితల్లి అమ్మవారి పండుగ దిగ్విజయంగా జరగడంలో వివిధ శాఖల ప్రభుత్వ అధికారులు కీలక పాత్ర పోషించారు. ప్రతీ ఒక్క అంశంలో ప్రత్యేక శ్రద్ధ వహించి ఎక్కడా ఎటువంటి విఘాతం కలుగకుండా ,ప్రజలు ఇబ్బందులు పడకుండా అన్ని రకాల చర్యలు చేపట్టారు. ఈ మేరకు వారి సేవలకు గుర్తింపుగా పోలీస్ శాఖ , విద్యుత్ శాఖ , పంచాయతీ శాఖ , ఆర్. డ.బ.ల్యూ.ఎస్, ,వైద్య శాఖ ,రెవెన్యూ శాఖ తో పాటు పలు శాఖలకు సంబంధించిన అధికారులను పైడితల్లి అమ్మవారి పండుగ కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ సన్మాన కార్యక్రమాన్ని బుధవారం నాడు పొందూరు మండల కేంద్రంలో మండల పరిషత్ కార్యాలయంలో వైభవంగా నిర్వహించారు. ప్రతీ ఒక్క శాఖ చేసిన సేవలను వివరిస్తూ వారి సేవలను అభినందించారు. ఈ సందర్భంగా ఆమదాలవలస సి. ఐ సత్యన్నారాయణ , పొందూరు ఎస్. ఐ సత్యన్నారాయణ , తహసీల్దార్ వెంకటేష్ రామానుజుల , విద్యుత్ శాఖ ఏ.డి రమణ మూర్తి , పంచాయతీ ఈ. ఓ మోహన్ బాబు ,తాడి వలస పి.హెచ్.సి డాక్టర్ నవీన్ కుమార్ , ఆర్. డబల్యూ.ఎస్ ఏ.ఈ ఎం.వి.కె నాయుడు తో పాటు పలు శాఖల అధికారులను,గ్రామాన్ని దీప కాంతులతో అత్యంత సుందరంగా మార్చిన లైటింగ్ సిబ్బందిని శాలువాతో ఘనంగా సన్మానించి మోమెంటోస్ అందజేశారు. అనంతరం సి. ఐ సత్యన్నారాయణ ,ఎస్. ఐసత్యన్నారాయణ ,తహసీల్దార్ వెంకటేష్ మాట్లాడుతూ అమ్మవారి పండుగ నిర్వాహణలో భాగస్వామ్యులు కావడం అదృష్టంగా భావిస్తున్నామన్నారు. ఎంతో మహిమ గల అమ్మవారి ఆశీస్సులు ఎల్లప్పుడూ ప్రజలపై ఉండాలని ఆకాంక్షించారు. అమ్మవారి పండుగ నిర్వహించడం అంటే ఒక్క శాఖ తో మాత్రమే అయ్యేది కాదని అన్ని శాఖల సమన్వయంతో కృషి వల్లనే నేడు విజయవంతంగా పండుగ మహోత్సవం ముగిసిందన్నారు. సుదీర ప్రాంతాల నుండి అధిక సంఖ్యలో తరలివచ్చిన ప్రతీ ఒక్కరినీ దృష్టిలో పెట్టుకోవడం జరిగిందన్నారు. పండుగ నిర్వాహణకు చేసిన ఏర్పాట్లను చూసి ప్రతీ ఒక్కరూ ఆశ్చర్యభరితం అయ్యారని తెలిపారు. అధికారుల కృషి తో పాటు అమ్మవారిని గ్రామంలోకి తెచ్చిన నాటి నుండి అమ్మవారి పండుగ ముగిసే వరకు అమ్మవారి పండుగ కమిటీ సభ్యులు విస్తృతంగా కృషి చేశారన్నారు. అమ్మవారి పండుగలో అధికారులను భాగస్వామ్యులు చేసి పలు సూచనలు సలహాలు అందజేసి , పండుగ విజయవంతం కావడానికి ప్రత్యేకంగా కృషి చేసిన ఆమదాలవలస ఎమ్మెల్యే , రాష్ట్ర పి. యూ.సి చైర్మెన్ కూన రవికుమార్ కు అధికారులతో పాటు పండుగ కమిటీ సభ్యులు ఈ సందర్భంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అమ్మవారి పండుగ కమిటీ సభ్యులు ,అధికారులు పాల్గొన్నారు.

# యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి:

మంజుల

**( ప్రజా జ్యోతి రిపోర్టర్ ) 25-06-2025.** వెల్దుర్తి మండల విద్యార్థులకు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ మంజుల విద్యార్థులకు తెలిపారు ఈ సందర్భంగా వెల్దుర్తి జూనియర్ కళాశాలలో జూన్ 26న అంటీ డ్రగ్ డే సందర్భంగా మత్తు పదార్థాల వల్ల కలిగే అనర్థాలు చెడు అలవాట్లకు చెడు వ్యసనాలకు బానిసలఅవుతారని విద్యార్థులకు అవగాహన కల్పించారు విద్యార్థి దశ ఎంతో కీలకమైందని పేర్కొన్నారు మత్తు పదార్థాల జోలికి వెళ్తే జీవితం అంధకారమవుతుందని చదువులో వెనుకబడతారు ఆర్థికంగా జీవితాలు మారిపోతాయి విద్యార్థులు ఈ విషయం దృష్టిలో పెట్టుకొని మంచి చదువులు చదవాలని వారు చెప్పడం జరిగింది

## ఎమ్మెల్యే ను మర్యాదపూర్వకంగా కలిసిన పెన్షనర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గం



**రణస్థలం , ప్రజా జ్యోతి న్యూస్ :** రణస్థలం , లావేరు మండలాలకు చెందిన సుమారు 400 మంది ఉన్న పెన్షనర్స్ అసోసియేషన్ కు నూతన కార్యవర్గం ఏర్పాటైంది. ఈ మేరకు బుధవారం నాడు క్యాంప్ కార్యాలయం లో నూతన కార్యవర్గ సభ్యులు ఎచ్చెర్ల ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వరరావుని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనను పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ నూతన కార్యవర్గం ఎన్నికలో అధ్యక్షులు గా పిన్నింటి సూర్యనారాయణ , ప్రధానకార్యదర్శి గా మాడుగుల రామారావు , ఉపాధ్యక్షులు గా బాలి రామునాయుడు , సహా కార్యదర్శి గా మన్నె కృష్ణానందం తదితరులు ఎన్నుకోబడినట్లు తెలియజేసారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారికి శుభాకాంక్షలు తెలియజేయ జేశారు.అనంతరం పెన్షనర్స్ అసోసియేషన్ బిల్డింగ్ కొరకు ఎమ్మెల్యే కు వారు విజ్ఞప్తి చేయగా ప్రభుత్వం తరుపున మంజూరు కు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

## పరీక్షలు రాసి వస్తుండగా దుర్ఘటన...రోడ్డు ప్రమాదంలో పెండ్యాల వాసి మృతి



**కంచికచర్ల, జూన్ 24, (ప్రజాజ్యోతి)** కంచికచర్ల గ్రామ శివారు శివ సాయి క్షేత్రం వద్ద 65వ నెంబర్ జాతీయ రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలోఒక వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు. కంచికచర్ల పోలీసులు అందించిన వివరాలు ప్రకారం కీసర టోల్ వేస్ కి చెందిన ట్రాక్టర్ రహదారిపై చెత్తాచెదారాన్ని సేకరించే పనిలో భాగంగా శివసాయి క్షేత్రము సమీపంలో జాతీయ రహదారి పై ఆగి ఉంది. మంగళవారం మధ్యాహ్నం ఒకటిన్నర ప్రాంతంలో విజయవాడ వైపు నుండి పల్సర్ బైక్ పై స్వగ్రామం పెండ్యాల వెళుతున్న షేక్ సమీర్ పాషా (20) ఎదురుగా వస్తున్న వాహనాన్ని తప్పించబోయి ఆగి ఉన్న ట్రాక్టర్ కుడివైపు భాగాన్ని బలంగా ఢీ కొట్టాడు. దీంతో హెల్మెట్ పగిలి తలకు తీవ్రంగా గాయాలవటంతో సమీర్ పాష అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడు స్వగ్రామం కంచికచర్ల మండలం పెండ్యాల గ్రామం. విజయవాడలో పరీక్షలు రాసి తిరిగి వస్తుండగా ఈ ప్రమాదం చోటు చేసుకుంది. సంఘటనా స్థలం వద్దకు చేరుకున్న కంచికచర్ల ఎస్సై బోనగిరి రాజు విచారణ చేపట్టి, ఆధార్ కార్డు ఆధారంగా పెండ్యాల గ్రామానికి చెందిన వ్యక్తిగా గుర్తించి, సమాచారాన్ని బంధువులకు అందజేశారు. మృతదేహాన్ని నందిగామ మార్చురికి తరలించి, కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## అబ్దుల్ కలాం నేషనల్ అవార్డును అందుకున్న ఉపాధ్యాయుడు,ఖాజభేగ్





**( ప్రజా జ్యోతి రిపోర్టర్ ) 25-06-2025.** కర్నూలు జిల్లా వెల్దుర్తి మండలానికి చెందిన రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత సామాజికవేత్త ఖాజబేగుకు అబ్దుల్ కలాం నేషనల్ అవార్డును హైదరాబాదుకు చెందిన వరల్డ్ చారిటి ట్రస్ట్ అనే స్వచ్ఛంద సంస్థ అందించారు. ఈ సందర్భంగా ఖాజాభేగ్ మాట్లాడుతూ వృత్తిని దైవంగా భావిస్తానని సమాజానికి నాకు చేతనైనంత సేవ చేస్తానని తెలిపారు . అబ్దుల్ కలాం ఇంటర్నేషనల్ అవార్డు అందుకోవడం ఆనందంగా ఉందని ఎంతో బాధ్యతతో చిత్తశుద్ధితో మరింత కృషి చేస్తానని, తనను ఈ అవార్డుకు ఎన్నుకున్న వరల్డ్ చారిటీ ట్రస్ట్ వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఎంతోమంది నిరుపేద విద్యార్థినీ విద్యార్థులను తన ఉత్తమ బోధనతో ఉన్నతంగా తీర్చిదిద్దుతూ వారిలో వ్యక్తిత్వ వికాసానికి కూడా పాటుపడుతూ, ఎన్నో సేవా కార్యక్రమాలు, మరియు రక్తదానాన్ని చేస్తూ సమాజంలో ఎంతో చైతన్యం తీసుకువస్తున్న ఖాజ బేగుకు ఈ అవార్డు రావడం కర్నూలు జిల్లా కు ఎంతో గర్వకారణం అని హెల్పింగ్ హాండ్స్ సేవా సంస్థ అధ్యక్షులు హరిసింహనాయుడు అన్నారు.

## ప్రభుత్వ బాలికల బీసీ హాస్టల్లో సీట్లు,పెంచండి



**( ప్రజా జ్యోతి రిపోర్టర్ ) 25-06-2025.** వెల్దుర్తి మండలం లో బాలికల విద్య మీద ప్రజల్లో అవగాహన పెరిగి తల్లిదండ్రులు తమ పిల్లలను చక్కగా చదివించుకోవాలని వసతి గృహాల్లో చేర్పించు కోవడానికి వస్తే వారికి సీట్లు లేవని తెలిసి ఎంతో వేదనకు గురవుతున్నారు. ఆడపిల్లలను పల్లెటూర్ల నుండి తిప్పి చదివించుకోలేమని వెల్దుర్తి బాలికల వసతి గృహంలో వసతి గృహాధికారిణి శైలజ చేసిన కృషి వల్ల విద్యార్థినిల్లో చక్కని క్రమశిక్షణ, చదువులు వస్తున్నాయని మండలంలోని వివిధ ప్రాంతాల నుండి వెల్దుర్తి ప్రభుత్వ బాలికల వసతి గృహంలో తమ పిల్లల్ని చేర్చుకోవడానికి వస్తే ప్రభుత్వ వసతి గృహంలో సీట్లు సరిపోయినన్ని లేవని తెలుస్తోందని బాలికల వసతి గృహాన్ని ప్రభుత్వం వెంటనే ఇప్పుడున్న సీట్లు కాక కనీసం 500 సీట్లు కేటాయిస్తూ బీసీ బాలికల వసతి గృహాన్ని విస్తరించాలని రైతుల, రైతు కూలీల నిరుపేద విద్యార్థినిలు చదువుకునే అవకాశం కల్పించాలని పలువురు ప్రజలు, ప్రజా సంఘాలు మరియు ముఖ్యంగా రైతులు, రైతు కూలీలు కోరుకుంటున్నారు .

# అత్యున్నత మార్కులు సాధించిన విద్యార్థినులకు ప్రోత్సాహక బహుమతుల ప్రధానం

**బద్వేల్ జూన్ 25 (ప్రజా జ్యోతి న్యూస్)** బుధవారం నాడు బద్వేలు పట్టణం లోని మహబూబ్ నగర్ లో వున్న జిల్లాపరిషత్ ఉర్దూ ఉన్నత పాఠశాలలో 2024-2025 విద్యాసంవత్సరం పదవ తరగతి పబ్లిక్ పరీక్షల్లో అత్యున్నత మార్కులు సాధించిన మొదటి, రెండవ, మూడవ శ్రేణి మార్కులు సాధించిన ముగ్గరు విద్యార్థినులకు బద్వేలు పట్టణ ఆవాజ్ కమిటి అధ్యక్షులు ఎస్.ఎ సత్తార్ ఆధ్వర్యంలో కౌన్సిలర్ మహమ్మద్ హసన్, వార్డు ఇన్చార్జి మహమ్మద్ హుసేన్(కాట్రాజ్), మరియు స్కూల్ కమిటీ ఛేర్మెన్ రంతుబాష వారి ఆర్థిక సహకారంతో ఒక్కొక్కరికి వెయ్యి రూపాయల నగదు, పెన్నులు, నోట్ పుస్తకాలు, బ్యాగులు బహుమతి గా అందచేశారు. మరియు"అరవిన్ ఫౌండేషన్" తరపున ఫౌండేషన్ సెక్రటరీ బద్వేలు గురుమూర్తి కీ.శే రతన్ టాటా జ్ఞాపిక, ప్రశంసాపత్రము అందచేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు గా స్టేట్ మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ యస్.మహబూబ్ బాష (బిగ్ బాస్) పాల్గొని మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థినులు అత్యధిక మార్కులు



సాధించినందుకు విద్యార్థినులను, ఉర్దూ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయ ఉపాధ్యాయినులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆవాజ్ కమిటి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు యస్. అన్వర్ బాష, జిల్లా అధ్యక్షులు చాంద్ బాష, సభ్యులు మస్తానయ్య, మహమ్మద్ ఆలి, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రాజేశ్వరి, ఉపాధ్యాయ ఉపాధ్యాయినులు, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# కార్పొరేట్ పాఠశాలల దోపిడీని కట్టడి చేయడంలో విఫలమైన విద్యాశాఖధికారులు

**ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు పెద్దుళ్ళపల్లి ప్రభాకర్**

**బద్వేల్ జూన్ 25 (ప్రజా జ్యోతి న్యూస్)** బద్వేలు పట్టణం తో పాటు నియోజకవర్గం లో వున్న కార్పొరేట్,ప్రైవేట్ పాఠశాలల ఫీజుల దోపిడీని అరికట్టడంలో విద్యాశాఖ అధికారులు విపలమయ్యారని అఖిల భారత యువజన సమాఖ్య జిల్లా అధ్యక్షులు పెద్దుళ్ళపల్లి ప్రభాకర్ పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ.. పాఠ్యపుస్తకాలు,నోటు పుస్తకాలు, యూనిఫామ్, అడ్మిషన్ తదితర ఫీజులతో విద్యార్థులను వారి తల్లిదండ్రులను మోసం చేస్తూ విద్యార్థులు కనీస సౌకర్యాలు కల్పించకుండా నిర్లక్ష్యం చేస్తూ లక్షలాది రూపాయలు వసూలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బద్వేలు పట్టణం లోని నారాయణ, శ్రీచైతన్య, ఫాతిమా, ఏ వీ అర్ మిగతా ప్రైవేట్ పాఠశాలల్లో ఫీజుల దోపిడీ చేస్తున్న అధికారులు పట్టించుకోకపోవడం ఏంటని ఆయన ప్రశ్నించారు. ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలల్లో బుక్కులు 7000 లకు పైగా అమ్ముతూ విద్యను వ్యాపారంగా మలచి విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్న విద్యాసంస్థలపై తక్షణమే తనిఖీలు నిర్వహించి ఆ పాఠశాలల గుర్తింపు ను రద్దుచేయాలని ఆయన డిమాండ్ చేశారు. బద్వేలు నియోజకవర్గం లోని బద్వేలు, పోరుమామిళ్ళ పట్టణాల్లో ఉన్న అన్ని ప్రైవేట్,కార్పొరేట్ విద్యాసంస్థలపై




అధికారులు ఉక్కుపాదం మోపి విద్యార్థులకు మరియు విద్యార్థుల తల్లిదండ్రులకు బాసటగా నిలవాలని ఆయన పేర్కొన్నారు. పాఠ్యపుస్తకాలు, స్కూలు ఫీజుల నియంత్రణ చేయకపోతే ఎఐఎస్ఎఫ్, ఏఐవైయఫ్ అధ్వర్యంలో విద్యాశాఖ కార్యాలయాలు ముట్టడిస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐవైయఫ్ జిల్లా సహాయ కార్యదర్శి వరికుంట్ల శ్రీను,బద్వేలు పట్టణ కార్యదర్శి మధు,జిల్లా సమితి సభ్యులు రామకృష్ణ, సుధాకర్, సుజన్, ఓబులేసు లు పాల్గొన్నారు.

# శ్రీ మహిళా వర్సిటీ లో ట్యాలి ప్రైమ్ విత్ జియస్టి వర్క్ షాప్

**జూన్ 25 తిరుపతి జిల్లా ప్రతినిధి (ప్రజాజ్యోతి)** శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయంలో ఎంబీఏ విభాగంలో ప్రొఫెసర్ బి విజయలక్ష్మి ఆధ్వర్యంలో ట్యాలి ప్రైమ్ అనే అంశంపై సావేరి సెమినార్ హాల్లో వర్క్ షాప్ నిర్వహించబడింది సదస్సు నిర్వాహకురాలు ప్రొఫెసర్ బి విజయలక్ష్మి గారు మాట్లాడుతూ అన్ని బిజినెస్ ఆర్గనైజేషన్ కి ట్యాలి ముఖ్యంని తెలిపారు దీని ద్వారా అకౌంటింగ్ విధానము చాలా సులభతరమని మరియు ట్యాలిలో జీఎస్టీ ని కూడా ఇంక్లూడ్ చేసి ఉండటం వలన అది వాడుకకు చాలా సులభమని యూజర్ ఫ్రెండ్లీ అని తెలిపారు ఇది విద్యార్థినులకు వారి భవిష్యత్తులో చాలా ఉపయోగకరమని తెలిపారు ఈ కార్యక్రమానికి వక్తగా విచ్చేసినటువంటి హిపోక్లాడ్ అకాడమీ ప్రైవేట్ లిమిటెడ్ సీనియర్ ఫ్యాకల్టీ రాంబాబు గారు మాట్లాడుతూ ట్యాలి అనేది మేక్ ఇన్ ఇండియాలో భాగంగా తయారైనటువంటి ఒక ఈ ఆర్ పి సాఫ్ట్వేర్ అని ప్రపంచం మొత్తం ఈ ట్యాలి ప్యాకేజ్ ని చాలా మంది యూజర్స్ వాడుతున్నారని మరియు గవర్నమెంట్ డిపార్ట్మెంట్లో కూడా ఈ ట్యాలి ప్యాకేజీ వాడుతున్నారని తెలిపారు ఈరోజు విద్యార్థులకు ట్యాలి పరిచయం మరియు ట్యాలి సాఫ్ట్వేర్ ఉద్దేశ్యం ఫైనాన్షియల్



అకౌంటింగ్ కోసం ట్యాలి ప్రైమ్ ఉపయోగించి కంప్యూటరైజ్డ్ ఫైనాన్షియల్ అకౌంటింగ్ ట్యాలి ప్రైమ్‌లో అకౌంటింగ్ మరియు ఇన్వెంటరీ మాస్టర్‌లను సృష్టించడం. అకౌంటింగ్ భావనల ప్రాథమిక అంశాల పరిచయం మరియు జిఎస్టి పరిచయం వస్తువులు మరియు సేవల పన్ను (జిఎస్టి) పై పూర్తి



గైడ్ నేర్పిస్తున్నామని తెలిపారు ఈ కార్యక్రమంలో ఎంబీఏ విభాగం అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు

# విద్యార్థులు మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి

**జూన్ 25 తిరుపతి జిల్లా ప్రతినిధి (ప్రజాజ్యోతి)** జూన్ 26, అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగం మరియు అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయంలోని మహిళా అధ్యయన కేంద్రం ఆధ్వర్యంలో బుధవారం, స్థానిక బాలాజీ కాలనీ, ఎల్ఐసి రోడ్డు నందు గల శ్రీ వేకటేశ్వర జూనియర్ కళాశాల విద్యార్థులకు మాదకద్రవ్యాల దుర్వినియోగం పై అవగాహనా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో, కార్యక్రమ నిర్వాహకులు మరియు మహిళా అధ్యయన కేంద్ర ప్రాజెక్ట్ అసోసియేట్ డా. ఇ. కోన ప్రభ మాట్లాడుతూ సమాజంలో మాదకద్రవ్యాల వినియోగం రోజురోజుకూ పెరుగుతోందని. అవగాహనా లోపం, స్నేహితుల ప్రలోభాలు, చెడు స్నేహాలు, సరదా వంటి కారణాలతో చాలామంది యువత, విద్యార్థులు గంజాయి, డ్రగ్స్ వంటి మత్తుపదార్థాలకు బానిసలవుతూ తమ భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మాదకద్రవ్యాల వినియోగం వలన శారీరక మరియు మానసిక అనారోగ్య సమస్యలు తలెత్తడమే కాకుండా ఆర్థిక నష్టం, నేరప్రవృత్తి, గౌరవ నష్టం మొదలైన దుష్పరిణామాలు ఎదురవుతాయని ఆమె అన్నారు. మాదకద్రవ్యాల దుర్వినియోగం పై ప్రతి ఒక్కరికీ సమగ్ర అవగాహన అవసరమని, మాదకద్రవ్యాల నిర్మూలనకై ప్రతి ఒక్కరూ బాధ్యత వహించాలని, మాదకద్రవ్యాల రహిత సమాజం ద్వారానే సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు. విద్యార్థులు మాదకద్రవ్యాల నుండి దూరంగా ఉండాలని , క్రమశిక్షణతో, ఉత్తమ లక్ష్యాలతో ముందుకు సాగాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో డా. ఇ. కోన ప్రభ అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగం మరియు అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం యొక్క ప్రాముఖ్యత మరియు థీమ్, మాదకద్రవ్యాల దుర్వినియోగానికి దారితీసే కారణాలు, వాటి ప్రభావాలు , మాదకద్రవ్యాల నిర్మూలనకు చేపట్టాల్సిన చర్యలు మరియు ఎన్. డి. పి.ఎస్ చట్టం మొదలైన అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ప్రకాష్ బాబు, పౌర




శాస్త్రం లెక్చరర్ చెన్నా రెడ్డి , మహిళా అధ్యయన కేంద్ర ప్రాజెక్ట్ అసిస్టెంట్స్ డా. ఎం. ఇంద్రాణి, శ్రీమతి ప్రీతి మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## టైలరింగ్ ట్రైనింగ్ సెంటర్ ను తనఖీ చేసిన మున్సిపల్ కమిషనర్



**బద్వేల్ జూన్ 25 (ప్రజా జ్యోతి న్యూస్)** స్థానిక పట్టణంలోని మైదుకూరు రోడ్డు యస్.బి.వి.ఆర్ కళాశాల నందు గల టైలరింగ్ ట్రైనింగ్ సెంటర్ ను బుధవారం నాడు మున్సిపల్ కమిషనర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ బద్వేల్ పురపాలక సంఘం నందు సుమారు 1500 మంది టైలరింగ్ శిక్షణ కు ఆన్లైన్ లో నమోదు చేసుకున్నారన్నారు. మొదట విడతగా 250 మందికి శిక్షణ వచ్చే నెల చివరకి పూర్తి అవుతుందన్నారు, వారందరు కూడా ఉచిత మిషన్ కోసం కాకుండా టైలరింగ్ పైన శ్రద్ధతో నేర్చుకుంటున్నారన్నారు. తొందర్లో కోటవీధి లో గల బాలికల ఉన్నత పాఠశాల నందు బి సి కార్పొరేషన్ ఈడి గారు మరో సెంటర్ కూడా ప్రారంభించడంకోసం సన్నాహాలు చేస్తున్నారన్నారు. ఈ సందర్భంగా రికార్డ్స్ మరియు బయోమెట్రిక్ హాజరు వంటి తదితర వివరాలు అడిగి తెలుసుకున్నారు. టైలరింగ్ సెంటర్ ను తనిఖీ చేసి ట్రైనింగ్ జరుగు విధానం పై సంతృప్తి వ్యక్తం చేశారు.

## ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి.. శ్రీ నారా చంద్రబాబు నాయుడు ని కలిసిన తుగ్గలి నాగేంద్ర దంపతులు

**టిడిపి పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి మరియు మాజీ శాలివాహన చైర్మన్ తుగ్గలి నాగేంద్ర, తుగ్గలి మాజీ జెడ్పిటిసి కే వరలక్ష్మి**



**ప్రజా జ్యోతి తుగ్గలి** బుధవారం రోజు మన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి.. శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారిని మర్యాదపూర్వకంగా కలవడం జరిగినది.. మన పత్తికొండ నియోజకవర్గం శాసనసభ్యులు.. శ్రీ కె ఈ శ్యాం బాబు ఆదేశాల మేరకు నియోజకవర్గంలో.. తుగ్గలి మండలంలో.. రెసిడెన్సి స్కూల్స్ గురించి.. మహిళలకు మరియు బాలురకు సంబంధించి మండలంలో రెసిడెన్సి స్కూలుకు సంబంధించి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారిని కలవడం జరిగినది ఆయన కూడా సానుకూలంగా స్పందించి ఖచ్చితంగా ఏర్పాటు చేస్తాను అనడం జరిగింది.. నారా చంద్రబాబు నాయుడుకు కృతజ్ఞతలు తెలియజేయడం జరిగినది.. తుగ్గలి నాగేంద్ర.. తెలుగుదేశం పార్టీ .. పార్టీ నిర్వాహ కార్యదర్శి మరియు మాజీ శాలివాహన చైర్మన్.. మరియు.. కే. వరలక్ష్మి.. మాజీ జెడ్పిటిసి తుగ్గలి బుధవారం రోజు ముఖ్యమంత్రి గారిని కలవడం జరిగినది..

## తుగ్గలి మండలంలోని ప్రైవేట్ స్కూల్లో నిలువు దోపిడీని అరికట్టాలి

**ఏఐవైఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు హనుమేష్**



**ప్రజా జ్యోతి తుగ్గలి** తుగ్గిలి మండలం పరిధిలోని అనేక ప్రవేట్ పాఠశాలలో విద్యను దోపిడీ చేస్తూ పాఠ్యపుస్తకాలను అమ్ముకొని సొమ్ము చేసుకుంటున్నారు ప్రవేట్ యజమాన్యం దోచుకుంటుంటే ఏ విధమైన సంబంధం లేనట్లు వ్యవహరిస్తున్నారు విద్యా మండలి అధికారులు ఎంఈఓ గారు దీనిపై దృష్టి పెట్టడం లేదు ప్రవేట్ స్కూళ్లకు దాసోహమై వారి విచ్చలవిడితనాన్ని అడ్డుకోలేకపోతున్నారు తక్షణమే ఎంఈఓ గారిని సస్పెండ్ చేయాలని ఏఐవైఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు హనుమేష్ గారు ప్రాతికేయలకు తెలపడం జరిగింది దీనిపై పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని వారు డిమాండ్ చేయడం జరిగినది

## వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చాలి

**బివిఎస్ పత్తికొండ తాలూకా కార్యదర్శి చెన్నకేశవులు**



**ప్రజా జ్యోతి తుగ్గలి** తుగ్గలి మండల కేంద్రంలో బుధవారం విలేకరులతో , బివిఎస్ పత్తికొండ తాలూకా కార్యదర్శి చెన్నకేశవులు మాట్లాడుతూ, దేశంలో అన్ని రాష్ట్రాలలో వాల్మీకులు ఎస్టీ జాబితాలో ఉన్నారని. ఇతర రాష్ట్రాల్లో వాల్మీకి బోయలు ఎస్సీ లుగా, ఎస్టీ లుగా పరిగణించబడుతుంటే తెలుగు రాష్ట్రాల్లో మాత్రం వారిని వెనుకబడిన తరగతుల వారిగానే పరిగణిస్తున్నారని, వేట ప్రధాన వృత్తిగా గల బోయ వాల్మీకిలకు ఈ రోజు ఎలాంటి కులవృత్తి లేదని చెప్పారు వాల్మీకి బోయలను ఎస్టీ జాబితాలో చేర్చాలని డిమాండ్ చేశారు. లేనియెడల ఉద్యమం ఇంకా తీవ్ర ఉధృతం చేస్తామని బివిఎస్ పత్తికొండ తాలూకా కార్యదర్శి చెన్నకేశవులు,హెచ్చరించారు. వాల్మీకులని ఎస్టీ జాబితాలో చేర్చేవరకు తమ పోరాటం ఆగదని తెలియజేశారు.

# ఏపిపిజిసెట్- 2025 పరీక్షల ఫలితాలు విడుదల చేసిన మానవవనరుల అభివృద్ధి శాఖ మంత్రి నారా లోకేష్

**జూన్ 25 తిరుపతి జిల్లా ప్రతినిధి (ప్రజాజ్యోతి)** ఆంధ్రప్రదేశ్ ఉన్నత విద్యా మండలి ఆధ్వర్యంలో శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయం ఎపిపిజిసెట్- 2025 నిర్వహించింది.శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయానికి తొలిసారిగా పిజిసెట్ నిర్వహించే బాధ్యతను ఉన్నత విద్యామండలి వారు అప్పగిస్తూ ఆచార్య పి.సి. వెంకటేశ్వర్లు ను కన్వీనర్‌గా నియమించారు. వారు పిజి సెట్ -2025 కన్వీనర్‌గా బాధ్యతలు చేపట్టిన వెంటనే పిజిసెట్ నిర్వహణకోసం కసరత్తు ప్రారంభించారు.ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ ఆచార్య మధుమూర్తి , ఎపిపిజిసెట్-2025 ఛైర్మన్, శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయ ఉపకులపతి అయిన ఆచార్య సి. హెచ్. అప్పారావు గారి మార్గదర్శనంలో పిజిసెట్ పనులు వేగంగాసాగాయి. మార్చి నెల 31వ తేదిన రాష్ట్రంలోని వివిధ విశ్వవిద్యాలయాలలో పిజి కోర్సు చేరే అభ్యర్థులు ఆన్‌లైన్‌ద్వారా ధరఖాస్తు చేసుకోవాలని ప్రకటన విడుదలయ్యింది. ఏప్రెల్ 2 నుంచి మే 25 వరకు విద్యార్థులు పిజి చేరేందుకు ఆన్‌లైన్ ధరఖాస్తులు సమర్పించారు. ఈ సంవత్సరం 31సబ్జెక్టులకు పిజి ఎంట్రెన్స్ నిర్వహించారు. జూన్ నెల 9వ తేది నుంచి 12 వ తేదీ వరకు పిజిసెట్ పరీక్షలు రోజు 10 సెషన్స్ లో ప్రశాంతంగా జరిగాయి. జూన్ 13, 14 తేదీలలో ఫిజికల్ ఎడ్యుకేషన్ అభ్యర్థుల సర్టిఫికెట్లు పరిశీలించారు. జూన్, 25 తేదీ గౌరవ మానవవనరుల అభివృద్ధి శాఖ మంత్రివర్యులు శ్రీ నారా లోకేష్ గారు ట్విట్టర్ వేదికగా ఇప్పుడే ఏపిపిజిసెట్ - 2025 ఫలితాలు విడుదల చేశారు. ఈ సందర్భంగా పత్రికా విలేఖరుల సమావేశం విశ్వవిద్యాలయం అధికారులు ఏర్పాటు చేశారు. యస్వీయూ ఉపకులపతి ఆచార్య అప్పారావు, రిజిస్ట్రార్ ఆచార్య భూపతి నాయుడు, కన్వీనర్ ఆచార్య పి.సి. వెంకటేశ్వర్లు, వివిధ కళాశాలల ప్రిన్సిపాల్స్ , డీన్లు తదితరులు హాజరై ఈ క్రింది అంశాలను వివరించారు.1.పిజిసెట్-2025 జీవో నెం. 44 ప్రకారం నిర్వహించబడింది. ఈ సంవత్సరం పిజిసెట్‌లో కొన్ని సబ్జెక్టులను కలిపివేసి విద్యార్థులకు వెసులుబాటును కలిగిస్తూ ఇప్పుడు మొత్తం 31 సబ్జెక్టులకు పరీక్షలు జరిగాయి. 2.ఇవి పిజి కోర్సులలో చేరే విద్యార్థులకోసం జరిగిన ఎంట్రన్స్ పరీక్షలు.వారు డిగ్రీ స్థాయిలో తెలుగు , ఇంగ్లీషు మాధ్యమాల్లో విద్యను అభ్యసించి ఉంటారు. అందువల్ల రెండు మాధ్యమాల విద్యార్థులను దృష్టిలో ఉంచుకొని ప్రతి ప్రశ్నా పత్రాన్ని ఆంగ్ల, తెలుగు మాధ్యమాల్లో ఇవ్వడం జరిగింది. ప్రశ్నాపత్రాలు ఏలాంటి దోషాలు లేకుండా, అసందిగ్ధత లేకుండా వున్నాయని విద్యార్థుల తెలియజేశారు .3.పిజిసెట్-2025 కోసం మొత్తం 25,688 మంది అభ్యర్థులు ధరఖాస్తు చేసుకున్నారు. 21995 మంది హాజరయ్యారు . 4.ఆంధ్రప్రదేశ్‌లో 17విశ్వవిద్యాలయాలలో నిర్వహించబ దుతున్న 143 సబ్జెక్టులలో విద్యార్థులు చేరేందుకు జరిగిన ఎంట్రన్స్ పరీక్షలు, రాష్ట్రంలోని 13 జిల్లాలతోపాటు, హైదరాబాదు నగరంతో కలిపి, 25 పరీక్ష కేంద్రాల్లో 31 సెంటర్లలో జరిగాయి. 5.ప్రతి రోజు మూడు సెషన్స్ విశ్వవిద్యాలయం అధికారులు పరీక్ష కోడ్ ను , ఎంపికచేసిన తర్వాత ప్రత్యేక పాస్ వర్డ్ ద్వారా ప్రశ్నాపత్రాలను ఆయా కేంద్రాలకు పంపడం జరిగింది. 6.ఎపిపిజిసెట్ పరీక్షల ఫలితాలు ఈ రోజు ప్రకటిస్తున్నాము. 21995 మంది పరీక్షలకు హాజరు కాగా, 19488 మంది ఉత్తీర్ణత సాధించారు. అనగా 88.6 శాతం మంది ర్యాంక్ లు పొందారు.7.స్త్రీలు 13485 మంది పరీక్షలు రాయగా, 12025 మంది ఉత్తీర్ణత సాధించారు (89%), పురుషులు 8510 మంది పరీక్షలు రాయగా, 7463 మంది ఉత్తీర్ణత సాధించారు (87.7%) 8.ఓసి అభ్యర్థులు 2758 మంది పరీక్షలకు హాజరు కాగా,2329 మంది (84%), బిసి-ఏ అభ్యర్థులు 2954 మంది పరీక్షలకు హాజరు కాగా, 2396 మంది ( 81%), బిసి-బి, అభ్యర్థులు 2467 మంది పరీక్షలకు హాజరు కాగా, 2048 మంది ( 83),బిసి-సి, అభ్యర్థులు 223 మంది పరీక్షలకు హాజరు కాగా,198 మంది (88%), బిసి-డి, అభ్యర్థులు 5267 మంది పరీక్షలకు హాజరు కాగా,4334 మంది (82%), బిసి-ఇ, అభ్యర్థులు 808 మంది పరీక్షలకు హాజరు కాగా,665 మంది (82%), ఎస్.సి- అభ్యర్థులు 5258 మంది పరీక్షలకు హాజరు కాగా, 5258 మంది (100%), ఎసి.టి. అభ్యర్థులు 2260 మంది పరీక్షలకు హాజరు కాగా,2260 మంది (100%) మంది ఉత్తీర్ణత సాధించారు. 9.మైనారిటీల విభాగాలలో ముస్లింలు 965 మంది దరఖాస్తు చేసుకోగా, 850 మంది పరీక్షలకు హాజరై , 712 మంది (83%) , క్రిస్టియన్లు 188 మంది దరఖాస్తు చేసుకోగా, 153 మంది పరీక్షలకు హాజరై, 144 మంది( 93%), సిక్కులు 2 మంది పరీక్షలకు హాజరై ఒక్కరు, ఇతర మైనారిటీలు 87 మంది దరఖాస్తు చేసుకోగా, 75 మంది పరీక్షలకు హాజరై 66 మంది ఉత్తీర్ణత సాధించారు.10.లోకల్ ఏరియా పరంగా పరిశీలిస్తే ఆంధ్రా విశ్వవిద్యాలయం పరిధిలో18220 మంది దరఖాస్తు చేసుకోగా, 15740 మంది పరీక్షలకు హాజరై, 14005 మంది (88.98) ఉత్తీర్ణత సాధించారు. శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం పరిధిలో 6800 మంది దరఖాస్తు చేసుకోగా, 5764 మంది పరీక్షలకు హాజరై, 5019 మంది (87%) ఉత్తీర్ణత సాధించారు. ఇతర రాష్ట్రాల అభ్యర్థులు 668 మంది దరఖాస్తు చేసుకోగా,491 మంది పరీక్షలకు హాజరై,464 మంది (94.5%) ఉత్తీర్ణత సాధించారు.11. బాటనీ(90%),కెమికల్ సైన్స్ (87),కామర్స్ (83.9%)కంప్యూటర్ సైన్స్ (83%),ఎకనామిక్స్ (79%)ఎడ్యుకేషన్ (98%), ఎలక్ట్రానిక్స్ (68%), ఇంగ్లీష్ (97%), ఫుడ్ %ఁ% న్యూట్రిషన్ (93%),జనరల్( 89%), జాగ్రఫీ (96%), జియాలజి (77%), హిందీ (97%), హిస్టరీ (95%), హ్యూమానిటీస్ ( 98%), లైఫ్ సైన్సెస్ (93%),ఫైనార్ట్స్ (53%), మాథెమాటిక్స్ (83%), పెర్ఫార్మింగ్ ఆర్ట్స్ (100%), ఫిజికల్ ఎడ్యుకేషన్ (91%), ఫిజిక్స్ (80%), పొలిటికల్ సైన్స్ (93%), , పాలిమర్ సైన్స్



(66%), సైకాలజీ (94%), సంస్కృతం (86%), సెరికల్చర్ (87%), స్టాటిస్టిక్స్ (79%), తమిళం (100), తెలుగు (91%), ఉర్దూ (71%), జువాలజీ (87%) .12. వివిధ సబ్జెక్టుల్లో మొదటి ర్యాంకర్ల వివరాలు ఇవి : 1. బాటనీ - టి. హారిక( ఒడిస్సా), 2. కెమిస్ట్రీ - ఎం. సత్య వెంకట యశస్విని( విశాఖపట్నం),3. కామర్స్ -ఎం. చిన్మయి వెంకట సాయి (కడప), 4. కంప్యూటర్ సైన్స్ - డి. వేద అరుణ్ ( విజయవాడ), 5. ఎకనామిక్స్ - వి. శంకర్ రావు ( శ్రీకాకుళం), 5. ఎడ్యుకేషన్ - ఏ. కంబగిరి స్వామి ( అనంతపురం), 6. ఎలక్ట్రానిక్స్ - బి. అర్పిత (కర్నూలు), 7. ఇంగ్లీష్ -షేక్ రుస్కర్( కడప), 8. ఫుడ్ %ఁ% న్యూట్రిషన్ - వి. గౌరి శివలిఖిత (విశాఖపట్నం), 9. జనరల్ - ఎం. ప్రేమ్ కుమార్ ( చిత్తూరు),10. జాగ్రఫీ - జె.దివ్యేశ్ రెడ్డి ( చిత్తూరు), 11. జియాలజి - డి.నవీన్ ( విజయనగరం), 12. హిందీ - జి.మాధురి ( విశాఖపట్నం), 13. హిస్టరీ - పి.రవి ప్రసాద్ ( విశాఖపట్నం) , 14. హ్యూమానిటీస్ - బి. రామకృష్ణ ( శ్రీకాకుళం), 15. లైఫ్ సైన్సెస్ - పి. కావ్య ( విశాఖపట్నం)16. ఫైనార్ట్స్ - ఎస్. వంశీ( విజయనగరం)17. మాథెమాటిక్స్ - కె. సాయి వైష్ణవి ( కాకినాడ), 18. పెర్ఫార్మింగ్ ఆర్ట్స్ - ఎం. జ్వాలా ప్రసాద్ ( విశాఖపట్నం),19. ఫిజికల్ ఎడ్యుకేషన్ - ఓ. మైత్రి ( కాకినాడ),20.ఫిజిక్స్ - కె. మనోహర్ (అమలాపురం),21. పొలిటికల్ సైన్స్ - వి. ఆకాశ్(( అనంతపురం), 22.పాలిమర్ సైన్స్ -పి. ఆదిత్య (తూర్పు గోదావరి),24.సైకాలజీ - డి. లక్ష్మీ మేఘన ( విశాఖపట్నం), 25.సంస్కృతం - సి. జ్యోతిక ( విశాఖపట్నం), 26.సెరికల్చర్ -జె. కావ్య శ్రీ ( శ్రీకాకుళం),27. స్టాటిస్టిక్స్ - ఇ. రేవతి(విశాఖపట్నం),28.తమిళం - ఎన్. అభిరామ్ ( తమిళనాడు),29. తెలుగు - సి. గౌరీశ్వరి(విశాఖపట్నం),30. ఉర్దూ - అబ్దుల్ బసఈద్ ఖాన్ ( రాయచోటి),31. జువాలజీ - బి. సింధు ప్రియ(అనంతపురం). ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో యస్వీయూ కళాశాలల ప్రిన్సిపాల్స్ ఆచార్య సుధారాణి, ఆచార్య పద్మావతి, ఆచార్య నరసయ్య, ఆచార్య శ్రీనివాసులు, డీన్లు ఆచార్య చంద్రాయుడు, ఆచార్య బాలాజీ, ఆచార్య నరసింహా పాల్గొన్నారు. ఈ సమావేశంలో ఏపిపిజిసెట్-2025 కార్యాలయ సిబ్బంది కామేశ్, నాగభూషణం, సుకుమార్, డా? వీరభద్ర, డా? వీరనాచారి , రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ లక్ష్మీనారాయణ స్వామి రాతి దేవస్థానంలో జేష్ట అమావాస్య ప్రత్యేక పూజలు

**5116 రూ. నిత్య అన్నదానం సులోచన**

**గుంతకల్లు జూన్ 25 (ప్రజా జ్యోతి)**: 25.6.25 కసాపురం లక్ష్మీనారాయణ స్వామి రాతి దేవస్థానంలో జేష్ట అమావాస్య పురస్కరించుకొని స్వామి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు మరియు ప్రసన్నాంజనేయ స్వామి వారికి విశేష పూజలు జరిగినది.ఆలయ అర్చకులు వారి నేతృత్వంలో ఆలయ ధర్మకర్తలు తలారి శకుంతల మ్మ పరశురాముడు వారి చేతుల మీదుగా పూజలు జరిగినవి,అర్చకులు రాకేష్ స్వామి మాట్లాడుతూ బుధవారం జేష్ట అమావాస్య కావున రాష్ట్ర నలుమూలల నుండి వందలాది మంది భక్తులు స్వామి అమ్మవారిని దర్శించి ఆశీస్సులు పొందారు. నిత్య అన్న ప్రసాద వితరణలో భారీగా భక్తులు రావడం బుధవారం నిత్యాన్న ప్రసాద వితరణకు ఒక్క రోజు అన్నదానం 5116 రూ అమ్మ నాన్న చిన్నయ్య రాజమ్మ గారి మీ ఆశీస్సులతో కూతురు సులోచన కుమారుడు శశవర్ధన్ సుధాకర్ రైల్వే హైస్కూల్ వైస్ ప్రిన్సిపాల్ వారి కుటుంబ సభ్యుల చేతుల మీద అన్న ప్రసాద్ వికరణ జరిగినది.వారికి వారి కుటుంబానికి శ్రీ లక్ష్మీనారాయణ స్వామి, శ్రీ అన్నపూర్ణేశ్వరి దేవి ఆశీస్సులు వారికి వారి కుటుంబానికి ఎల్లవేళలా ఉండాలని కోరుకుంటూ బుధవారం రోజున నీరుగాని పండ్లు నూగులు అన్నదానం వస్త్రాలు ధన ధాన్యం ఇలాంటివి ఏమైనా కూడా దానం చేస్తే మీ జీవితంలో సంపద పెరుగుతుంది.సుఖ సంతోషాలుకలగతాయని అన్నారు.అర్చకులు చెన్నకేశవ మాట్లాడుతూ స్వామివారి దివ్య ఆశీస్సులతో ఈ దైవ అన్నదాన పుణ్య కార్యాల్లో భక్తులను ప్రజలను భాగస్వా ములు చేయాలని మీ ఇంట్లో ఏ శుభకార్యాలు ఉన్నా దంపతుల మీ పుట్టినరోజులు, మీ పెళ్లి రోజులు,మీ పిల్లల పుట్టిన రోజులు,ఇతరత్రా వివిధ శుభకార్యాలలో రూ: 1125 ఒక్కరోజు స్వామి అమ్మవారికి దీపతో నైవేద్యాలు పూల హారాలు తోమాలు భక్తులకు కుంకుమార్చన తులసి ధనముతో పూజలో స్వామి పాదాలకు పాలాభిషే కం భక్తులకు చేతుల మీదుగా అదే రోజు నిత్య అన్నదానంలో 1225 రూపాయలు ఇచ్చిన దాతల కుటుంబ సభ్యుల చేతుల మీదుగా భక్తులకు అన్న ప్రసాద జరిపించబడు ను ఉభయదారులకు ఆలయ ట్రస్టు ద్వారా చిరు సత్కారంతో స్వామి అమ్మవారి లడ్డు ప్రసాదాలు స్వామివారి పట్టు వస్త్రాలు స్థల చరిత్ర బుక్స్ స్వామి అమ్మవారి చిత్రపటం ఇవ్వబడును,సుధాకర్ మాట్లాడుతూ ఇక్కడ ఒక్కరోజు మా అమ్మ నాన్నల ఆశీస్సులతో అన్నదానం చేయటం మా అదృష్టంగా భావిస్తూ అలాగే కసాపురంలో శ్రావణమాసంలో ఒకే రోజు 3 ఆంజనేయస్వామి దర్శనం చేస్తూ ఉన్నాం కొంతమంది భక్తులు అనివార్య కారణాల వల్ల దూరప్రాంతాలకు వెళ్లలేని భక్తులకు ఆర్థికంగా మానసికం గా అనేక సమస్యలు ఉన్నవారి కి ఇక్కడే



కసాపురం లోనే మూడు ఆంజనేయస్వాముల దర్శనం చేసుకొనవచ్చును ఇది ఒక సువర్ణ అవకాశం 1) కసాపురం నెట్టికంటి అంజనేయ స్వామి దర్శనం, 2 )బాల ఆంజనేయ స్వామి దర్శనం, శ్రీ లక్ష్మీనారాయణ స్వామి రాతి దేవస్థానంలో వెలసిన 3.ప్రసన్నాంజనేయ స్వామి దర్శనమైన చేసుకోవ చ్చు అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరుచున్నాము. తలారి పరుశురాముడు మాట్లాడుతూ స్వామి అమ్మ వారి దర్శనం నిత్య అన్నదానమునకు పెద్ద సంఖ్యలో రాష్ట్రం నలుమూ లల నుంచి వచ్చిన భక్తులకు ధన్యవాదాలు తెలియజేస్తు న్నాం అన్నారు.ఈ కార్యక్రమం లో విజయ,రాధిక,శివ రత్న, మురళి మహిళలు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొనడం జరిగినది.

# స్పెషల్ కోర్టు ద్వారా అగ్రిగోల్డ్ బాధితులకు త్వరగా న్యాయం చేయాలి

**గుంతకల్లు జూన్ 25 (ప్రజా జ్యోతి)**: రాష్ట్ర ప్రభుత్వం అగ్రిగోల్డ్ బాధితుల విషయంలో ముందుకు వచ్చి రాష్ట్ర కమిటీలు జిల్లా స్థాయి కమిటీలు వేసి ఆస్తులు వెరిఫికేషన్ చెయ్యటం, అదేవిధంగా స్పెషల్ కోర్టు కోసం ప్రయత్నాలు చేయడం హర్షించదగ్గ విషయమని ప్రభుత్వానికి అభినందనలు తెలియజేస్తున్నామని అగ్రిగోల్డ్ కస్టమర్ అండ్ ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తిరుమలరావు అన్నారు. బుధవారం గుంతకల్లు సిపిఐ పార్టీ కార్యాలయంలో అగ్రిగోల్డ్ బాధితుల గ్రూప్ సమావేశం కార్యక్రమంలో అగ్రిగోల్డ్ కస్టమర్స్ అండ్ ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేష న్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తిరుపతిరావు ,అనంతపురం జిల్లా అధ్యక్షులు బి. నారాయణప్ప, గుంతకల్లు బ్రాంచ్ అగ్రిగోల్డ్ బాధ్యులు వెంకటేశు,గౌరమ్మ,జయమ్మ తదితరులు ఆధ్వర్యంలో ఒక 20 మందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తిరుమలరావు, నారాయణప్ప మాట్లాడుతూ అగ్రిగోల్డ్ బాధితుల కోసం రాష్ట్ర ప్రభుత్వం ముందుకు వచ్చి రాష్ట్ర కమిటీలు జిల్లా స్థాయి కమిటీలు వేసి అగ్రిగోల్డ్ ఆస్తుల వెరిఫికేషన్ చేయటం, అదే విధంగా స్పెషల్ కోర్టు కోసం ప్రయత్నం చేయడం హర్షించదగ్గ విషయం అని ప్రభుత్వానికి అభినందనలు తెలియజేసినారు.ప్రభుత్వం కమిటీలతో కాలయాపన చేయకుండా త్వరగా స్పెషల్ కోర్టు ఏర్పాటు చేసి అదే విధంగా సిఐడి వారిని కూడా ఒక సిట్ ఏర్పాటు చేసి అగ్రిగోల్డ్ ఆస్తుల వెరిఫికేషన్ ప్రక్రియని వేగవంతంగా పూర్తి చేసి వాటిని వేలం ద్వారా అమ్మి గాని లేదా బాధితులకు భూములు ఇవ్వడం ద్వారా గాని త్వరగా సమస్యను పరిష్కరించాలని వారు ప్రభుత్వాన్ని కోరారు.ప్రభుత్వం ఎక్కడ నిర్లక్ష్యం వహించిన మరొక ఉద్యమానికి అందరం సిద్ధం కావాలని బాధితులని కోరారు.ప్రభుత్వం ఏదో పని చేస్తుంది కదా అని అగ్రిగోల్డ్ కస్టమర్స్ అండ్ ఏజెన్సీ వెల్ఫేర్ అసోసియేషన్ సైలెంట్ గా




లేదని రాష్ట్రవ్యాప్తంగా అగ్రిగోల్డ్ బాధితులు అందరిని కలిసి జరుగుతున్నటువంటి విషయాలు తెలియజేస్తూ ప్రభుత్వం త్వరగా పని చేయాలని చేయకపోతే మనమందరం మరొక ఉద్యమానికి ముందుకు పోవాలని తెలియజేశారు.

## పల్లు కుటుంబలును పరామర్శించన ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్య ప్రభ రాజా



**కాకినాడ జిల్లా ప్రత్తిపాడు మండలం ప్రజా జ్యోతి రిపోర్టర్. వీరబాబు** ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించిన ఉత్తరకంచి గ్రామం బిజెపి సీనియర్ నాయకులు , బిజెపి పార్టీ మాజీ మండల అధ్యక్షులు, బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యులు అయిన గున్నా బత్తుల రాజబాబు కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే సత్య ప్రభ పరామర్శించారు... వారి కుటుంబ సభ్యులను ఓదార్చి,ధైర్యం చెప్పి, ఆర్థిక సహాయం చేశారు.. వారి కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.....ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మానవతావాది, మంచి నాయకుడు అయిన గున్నా బత్తుల రాజబాబు మరణం దురదృష్టకరమని, రోడ్డు ప్రమాదంలో వారు ప్రాణాలు కోల్పోవడం చాలా బాధనిపించిందని అన్నారు.. కూటమి లో ఉత్సాహంగా పనిచేసేవారని, కల్మషం లేని వ్యక్తి అని అన్నారు.. స్థానిక కూటమి శ్రేణులు ఆమె వెంట ఉన్నారు..

## పాడేరు మండలం అబ్జర్వర్ గా వంతల నాగేశ్వరరావు.



**అనంతగిరి జూన్ 25. ప్రజా జ్యోతి న్యూస్.రిపోర్టర్ శంకర్** తెలుగుదేశం పార్టీ సంస్థ గత ఎన్నికలనుదృష్టిలో పెట్టుకొని అరకు నియోజకవర్గం అరకు పార్లమెంట్ కోశాధికారి. దుంబ్రిగూడ మండలంనకు చెందిన వంతల నాగేశ్వరరావును పాడేరు మండలం పార్టీ ఎన్నికల కమిటీ అబ్జర్వర్ గా రాష్ట్ర అధిష్టానం నియమించినట్లు నాగేశ్వరరావు తెలిపారు. పార్టీ నియమ నిబంధనలు పాటిస్తూ ఎన్నికల నిర్వహణ సక్రమంగా జరిగేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

## ఉద్యోగ భద్రత కల్పించాలి

**లైన్ డిపార్ట్మెంట్ క్లారిటీ ఇచ్చిన తరువాతనే బదిలీలు చేపట్టాలి**
**పదోన్నతి మార్గం పై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలి**
**సొంత మండలాల్లో ఉద్యోగం చేసుకునే అవకాశం కల్పించాలి**
**రాష్ట్ర ప్రభుత్వ తీరుపై సచివాలయం మహిళా పోలీసులు ఆందోళన**



**పొందూరు ,ప్రజా జ్యోతి న్యూస్ :** క్లస్టర్ విధానం పేరుతో కూటమి ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా సచివాలయాలలో బదిలీలు చేపడుతూ మహిళా పోలీసులను గందరగోళ పరిస్థితిలో నిలబెట్టింది. దీంతో మహిళా పోలీసులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. బుధవారం నాడు పొందూరు మండలానికి చెందిన 26 పంచాయతీల మహిళా పోలీసులు విధులు బహిష్కరించి స్థానిక మండల పరిషత్ కార్యాలయం ,పోలీస్ స్టేషన్ వద్ద నల్ల బ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేశారు. తమకు ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సచివాలయం మహిళా పోలీస్ సుమలత మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వం ఏర్పాటు చేసిన సచివాలయం వ్యవస్థ లో 11 విభాగాల్లో మహిళా పోలీస్ విభాగం ఒకటని పేర్కొన్నారు. ఐదేళ్లు పూర్తయిన సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం బదిలీల జీవో విడుదల చేసిందన్నారు. ఈ జీవో కారణంగా మిగతా డిపార్మెంట్ ఉద్యోగుల కంటే మహిళా పోలీసులే ఎక్కువ శాతం నష్టపోతున్నారని తెలిపారు. రేషనలైజేషన్ లో భాగంగా ఎక్కువ స్థానంలో నో ఆప్షన్ చూపిస్తున్నారని వాపోతున్నారు. మండలంలో 26 సచివాలయంలో 26 మహిళా పోలీసులు ఉండగా కేవలం 7 గురికి మాత్రం ఎస్ ఆప్షన్ చూపిస్తున్నారని మిగతా వారి పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు. తమకు ఒక నిర్దిష్టమైన సర్వీస్ రూల్స్ లేవని తెలిపారు. తమకంటూ ఒక లైన్ డిపార్ట్మెంట్ లేకపోవడం తో ఇబ్బందులకు గురి అవుతున్నామని అవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం మహిళా పోలీసుల ఉద్యోగ భద్రత పై ఒక స్పష్టత ఇవ్వాలన్నారు. వీటితో పాటు ప్రమోషన్ చానల్ పై స్పష్టత ఇచ్చేందుకు ప్రణాళిక రూపొందించాలని స్పష్టం చేశారు . నో ఆప్షన్ ఉన్న చోట మిగులు ఉద్యోగులను ఏ విభాగంలోకి పంపిస్తారో స్పష్టత ఇవ్వాలని కోరారు. తమ డిమాండ్లను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని లేనియెడల ఉద్యమం తీవ్రతరం చేస్తామని తెలిపారు. అనంతరం తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఎంపిడిఓ మన్మదరావు కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో 26 సచివాలయాల మహిళా పోలీసులు డి కమల, పి అరుణ కుమారి, పి నీరజ,హెచ్ అనిత , పి కల్యాణి తదితరులు పాల్గొన్నారు

## జీ.ఓ నెంబర్ 5 ను సవరించాలి

**సొంత మండలాల్లోనే బదిలీలకు అవకాశం కల్పించాలి పదోన్నతి పట్ల ప్రభుత్వం ఆలోచించాలి మండల సచివాలయం విలేజ్ సర్వేయర్ల డిమాండ్**



**పొందూరు ,ప్రజా జ్యోతి న్యూస్:** సచివాలయం ఉద్యోగులను మనోవేదనకు గురి చేస్తున్న జీవో నెంబర్ 5 ను సవరించాలని మండల సచివాలయం విలేజ్ సర్వేయర్లు డిమాండ్ చేశారు.ఈ మేరకు ప్రభుత్వం చేపడుతున్న బదిలీలకు నిరసనగా పొందూరు మండల కేంద్రంలో ఎంపిడిఓ కార్యాలయం ఆరుబయట నిరసన వ్యక్తం చేశారు. అనంతరం తమ సమస్యలకు పరిష్కారం కోరుతూ ఎంపిడిఓ మన్మధరావు కు ,తహసీల్దార్ వెంకటేష్ రామానుజుల కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సొంత మండలాల్లోనే బదిలీలకు అవకాశం కల్పించాలని కోరారు. బదిలీలకు ముందు పదోన్నతి మార్గం పై స్పష్టత ఇవ్వాలని కోరారు. దీంతో పాటు ఇంక్రిమెంట్ విషయం పై ప్రభుత్వం ఆలోచించాలని డిమాండ్ చేశారు. ఏ ఉద్యోగులకు లేని కొత్త రకం నిబంధనలను సచివాలయం ఉద్యోగులకు విధించడం అన్యాయమన్నారు. నామ మాత్రపు జీతాలు ఇస్తూ తమను వేరొక చోటుకు బదిలీ చేస్తే చాలీ చాలని జీతంతో ఇక్కట్లు ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. తమ సమస్యల పట్ల ప్రభుత్వం సానుకూలంగా స్పడించాపని డిమాండ్ చేశారు. ప్రభుత్వ తీరుకు నిరసనగా ఉద్యోగులం అందరూ గురువారం నాడు కలెక్టరేట్ ను ఆశ్రయిస్తామని తెలిపారు.

# చదువుల పేరుతో లక్షల వ్యాపారమా?




**బద్వేల్ జూన్ 25( ప్రజా జ్యోతి న్యూస్)** జిల్లా లో ప్రైవేట్ కార్పొరేట్ విద్యా సంస్థల యాజమాన్యాలు చదువుల పేరుతో లక్షల వ్యాపారానికి తెరలేపాయని, వీటిని అరికట్టాల్సిన విద్యాశాఖ అధికారులు ఏమాత్రం పట్టించుకోకపోవడం దారుణమని డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ముడియం చిన్ని తెలిపారు. బుధవారం నాడు కడపలో స్థానిక కార్యాలయం నందు విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ముడియం చిన్ని మాట్లాడుతూ జిల్లాలోని ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలు విద్యా హక్కు చట్టాన్ని ఎక్కడ అమలు చేయకుండా చదువుల పేరుతో లక్షల వ్యాపారానికి తెర లేపారని విమర్శించారు. ప్రధానంగా కార్పొరేట్ సంస్థలైన చైతన్య నారాయణ భాష్యం లాంటి విద్యాసంస్థలలో ఫీజుల రూపంలో లక్షల రూపాయలు తల్లిదండ్రుల నుంచి ముక్కు పిండి వసూలు చేస్తున్నారన్నారు. నిబంధనల ప్రకారం పాఠ్యపుస్తకాలు యూనిఫాంలో ఇతర వస్తువులు ఏవి అమ్మకూడదని నిబంధన ఉన్న ప్రతి విద్యా సంస్థలో ఫీజులు పట్టిక డిస్ప్లే చేయాలని ఉన్న ఎక్కడ ఇది అమలు కావడం లేదు అన్నారు. విద్యాశాఖ అధికారులు కల్లుండి చూడలేని పరిస్థితిలో నిద్రావస్థలో జోగుతున్నారన్నారు. విద్యాశాఖ అధికారులు జిల్లాల ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలను తనిఖీలు వంటివి నిర్వహించకపోవడం కారణం చేత విచ్చలవిడితనం మరింత పెరిగిపోయిందన్నారు. ఇప్పటికైనా విద్యాశాఖ అధికారులు నిద్రమత్తు వీడి నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న ప్రైవేట్ కార్పొరేట్ విద్యా సంస్థల ను తనిఖీలు నిర్వహించి వాటిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. లేకుంటే రాబోవు రోజుల్లో విద్యార్థుల తల్లిదండ్రులతో కలిసి ఆందోళన బాట పడతామని హెచ్చరించారు. సమావేశంలో నగర కార్యదర్శి విజయ్ నాయకులు సాయి పాల్గొన్నారు.

# పోలీసు సంక్షేమ పాఠశాలలో ఉపాధ్యాయ ఉద్యోగాల భర్తీకి చర్యలు.

విజయనగరం జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, ఐపిఎస్.



**విజయనగరం జిల్లా, ప్రజా జ్యోతి న్యూస్, స్టాఫ్ రిపోర్టర్ రాము:** మాథ్స్, ఇంగ్లీషు ఉపాధ్యాయ ఉద్యోగాలను భర్తీ చేయనున్నట్లుగా వెల్లడించిన జిల్లా ఎస్పీ. ఉపాధ్యాయ ఉద్యోగాలతోపాటు కంప్యూటరు ఆపరేటర్ మరియు గార్డనరును నియమించేందుకు చర్యలు. విజయనగరం జిల్లా పోలీసుశాఖ ఆధ్వర్యంలో ఎఆర్ పోలీసు లైన్స్ నడపబడుచున్న పోలీసు వెల్ఫేర్ ఇంగ్లీషు మీడియం పాఠశాలలో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ ఉద్యోగాల్ని భర్తీ చేయనున్నట్లుగా జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, ఐ.పి.ఎస్ జూన్ 25న తెలిపారు. ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకొనే అభ్యర్ధులు తమ విద్యార్హతలతో పాటు, ఖచ్చితంగా ఆంగ్లంలో విద్యా భోదన చేయగలిగిన సామర్ధ్యం ఉండాలన్నారు. ఉద్యోగ ఖాళీలు, విద్యా అర్హత వివరాలు ఈ క్రింది విధంగా ఉన్నవి. 1. ప్రీ ప్రైమరీ ఉపాధ్యాయ ఉద్యోగం - ఖాళీ - 1: ప్రీ ప్రైమరీ నుండి యు.కే.జి. విద్యార్థులకు ఆంగ్లంలో భోదించగలగాలి. డి.ఈడి. లేదా బి.ఈడి. విద్యార్హతతోపాటు కంప్యూటరు పరిజ్ఞానం కలిగి ఉండాలి. 2. 2వ తరగతి కొరకు సింగిల్ మదర్ టీచర్ ఉద్యోగం - ఖాళీ - 1: 2వ తరగతి విద్యార్ధులకు సింగిల్ మదర్ టీచరుగా పని చేయుటకు డి. ఈడి. లేదా బి.ఈడి. అర్హతలతోపాటు ఆంగ్లంలో అన్ని సబ్జెక్టులను భోదించగలగాలి. 3. 3 నుండి 5వ తరగతి విద్యార్థులకు ఇంగ్లీషు సబ్జెక్టును భోదించేందుకు ఉపాధ్యాయ ఉద్యోగం - ఖాళీ - 1: 3 నుండి 5వ తరగతి విద్యార్థులకు ఇంగ్లీషు సబ్జెక్టును భోదించేందుకు డి.ఈడి. లేదా బి.ఈడి. విద్యార్హత కలిగి ఉండాలి. 4. 6 నుండి 10వ తరగతి విద్యార్థులకు గణితంను భోదించేందుకు ఉపాధ్యాయ ఉద్యోగం - ఖాళీ - 1: 6 నుండి 10వ తరగతి విద్యార్థులకు గణితంను ఆంగ్లంలో భోదించగలిగి, బి.ఈడి. విద్యార్హత కలిగి ఉండాలి. 5. కంప్యూటరు ఆపరేటరు ఉద్యోగం - ఖాళీ - 1: కంప్యూటరు ఆపరేటరుగా పని చేయుటకు బి.ఎస్సీ లేదాబి.కాం లేదా ఇతర కంప్యూటరు పరిజ్ఞానం కలిగిన డిగ్రీ లేదా సర్టిఫికేట్ కోర్సులను అర్హతగా కలిగి ఉండాలి. 6. తోటమాలి - ఖాళీ - 1: పాఠశాలలో తోటమాలిగా పని చేయుటకు ఆసక్తి కలిగిన వ్యక్తులు దరఖాస్తు చేసుకోవచ్చు. పైన తెలిపిన ఉద్యోగాలను భర్తీ కొరకు ఆసక్తి, అర్హత కలిగిన అభ్యర్ధులు జూన్ 30 తేదిన ఉదయం 10గంటలకు విజయనగరం కంటోన్మెంట్ పోలీసు క్వార్టర్సు సమీపం నందుగల పోలీసు వెల్ఫేర్ ఇంగ్లీషు మీడియం పాఠశాల నందు నిర్వహించే ఇంటర్వ్యూ మరియు డెమో క్లాసులకు నేరుగా హాజరుకావచ్చునన్నారు. మరిన్ని వివరాల కొరకు మరియు సందేహాల నివృత్తి కోసం స్కూల్ ఆఫీసు నంబర్లు - 9441022874, 6305883484 లేదా రిజర్వ్ ఇన్స్పెక్టర్ - 9121109485, వెల్ఫేర్ ఆర్ఎస్ఐ - 9121109484 సంప్రదించ వచ్చునని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, ఐపిఎస్ ప్రకనలో తెలిపారు.

# ట్రాఫిక్ రెగ్యులేషను, రహదారి భద్రతకు జిల్లాకు క్రొత్తగా 16 మోటారు సైకిళ్ళు కేటాయింపు..

విజయనగరం జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, ఐపిఎస్.






**విజయనగరం జిల్లా, ప్రజా జ్యోతి న్యూస్, స్టాఫ్ రిపోర్టర్ రాము:** క్రౌడ్ కంట్రోల్ చేసేందుకు మోటారు సైకిళ్ళుకు అత్యాధునిక టెక్నాలజీతో రూపొందించినట్లుగా తెలిపిన జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, ఐపిఎస్ త్వరలో జిల్లాలోని వివిధ పోలీసు స్టేషన్లుకు మోటారు సైకిళ్ళను అందజేయనున్నట్లుగా తెలిపిన జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, ఐపీఎస్. విజయనగరం జిల్లాలో ట్రాఫిక్ రెగ్యులేషను, రహదారి భద్రత కోసం జిల్లాకు క్రొత్తగా 16 మోటారు సైకిళ్ళను రాష్ట్ర డిజిపి కార్యాలయంలోని పి.టి.ఓ. కేటాయించినట్లు, సదరు మోటారు సైకిళ్ళు జిల్లా కేంద్రానికి చేరుకున్నట్లుగా జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ జూన్ 25న తెలిపారు. జిల్లా పోలీసు కార్యాలయ ప్రాంగణంలో పార్కింగు చేసిన నూతన మోటారు సైకిళ్ళను జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, ఐపిఎస్ మాట్లాడుతూ - రహదారి భద్రత మరియు ట్రాఫిక్ రెగ్యులేషను విధులను సమర్ధవంతంగా నిర్వహిచేందుకు విజయనగరం జిల్లాకు క్రొత్తగా 16 మోటారు సైకిళ్ళను రాష్ట్ర డిజిపి కార్యాలయం కేటాయించిందన్నారు. వీటిలో 15 టివిఎస్ అపాచీ మోటారు సైకిళ్ళు, ఒక రాయల్ ఎన్ఫీల్డ్ మోటారు సైకిలు కలవన్నారు. ఈ మోటారు సైకిళ్ళుకు సైరన్, బ్లింకర్స్. పబ్లిక్ అడ్రసింగ్ సిస్టం, క్రౌడు కంట్రోల్ చేసేందుకు అత్యాధునిక టెక్నాలజీతో రూపొందించారన్నారు. ఈ మోటారు సైకిళ్ళను జిల్లాలో ట్రాఫిక్ అవాంతరాలు తరుచూ ఏర్పడుతున్న పోలీసు స్టేషన్లుకు, రహదారి ప్రమాదాలు తరుచూ జరుగుతున్న పోలీసు స్టేషన్లుకు కేటాయించనున్నా మన్నారు. ఈ మోటారు సైకిళ్ళను సంబంధిత పోలీసు స్టేషను సిబ్బంది వినియోగించి, ట్రాఫిక్ అవాంతరాలు ఏర్పడిన ప్రాంతాలకు, రహదారి ప్రమాదాలు జరిగిన సంఘటన స్థలాలకు శీఘ్రంగా చేరుకొని అవకాశం ఉంటుందన్నారు. ఫోర్ వీలర్స్ వెళ్ళలేని మారుమూల ప్రాంతాలకు కూడా ఈ మోటారు సైకిళ్ళను వినియోగించి, పోలీసు సిబ్బంది, అధికారులు చేరుకొనే అవకాశం ఉంటుందన్నారు. ప్రధాన రహదారులు, ట్రాఫిక్ హబ్లలో సత్వర చర్యలు చేపట్టడమే కాకుండా ట్రాఫిక్ నియంత్రణ, రహదారి భద్రత నియమాలపై ప్రజలకు అవగాహన కల్పించనున్నామన్నారు. ప్రజలు కూడా తమవంతు సహకారాన్ని పోలీసుశాఖకు అందించాలని, రహదారి భద్రత నియమాలను ప్రతీ ఒక్కరూ పాటించాలని, రహదారి ప్రమాదాల నియంత్రణలో ప్రజలంతా భాగస్వాములు కావాలని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్బీ సిఐలు ఎ.వి.లీలారావు, ఆర్.వి.ఆర్.కే.చౌదరి, ఆర్ఎస్ఐ (ఎం.టి.ఓ) ఆర్.రమేష్కుమార్, ఆర్ఎస్ఐ (అడ్మిన్) ఎన్.గోపాలనాయుడు మరియు ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# చందులూరు హైస్కూల్లో బదిలీ ఉపాధ్యాయులకు వీడ్కోలు





**విజయనగరం జిల్లా, ప్రజా జ్యోతి న్యూస్, స్టాఫ్ రిపోర్టర్ రాము:** లక్కవరపుకోట మండలం చందులూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం ఉదయం ఇటీవల బదిలీపై పాఠశాలను విడిచిపెట్టి వెళ్లిన10 మంది ఉపాధ్యాయులకు చందలూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సగుబండి శివరామకృష్ణ , పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ బండారు సన్యాసిరావు, ఉపాధ్యాయ సిబ్బంది ఆధ్వర్యంలో వారిని ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు శివరామకృష్ణ మాట్లాడుతూ బదిలీపై వెళ్లిన ప్రధానోపాధ్యాయులు బి.గోవిందరాజులు, ఇతర సిబ్బంది పాఠశాలకు ఎంతగానో అభివృద్ధి చేశారని,పాఠశాలను ఉన్నత స్థాయిలో నిలబెట్టడానికి వారి కృషి వర్ణన తీతమని. వారు తీర్చిదిద్దిన పాఠశాల ను మరింత ముందుకు తీసుకు వెళ్తామని తెలియజేశారు. పి ఎం సి చైర్మన్ సన్యాసిరావు మాట్లాడుతూ. బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులందరూ సమిష్టి గ్రుషితో పాఠశాలను ఉన్నత స్థాయికి తీసుకు వెళ్ళారని వారికి మా గ్రామ ప్రజలు విద్యార్థులు రుణపడి ఉంటారని కొనియాడారు. బదిలీపై వెళ్లిన ప్రధాన ఉపాధ్యాయులు బి. గోవిందరాజులు మాట్లాడుతూ సందులూరు చందులూరు పాఠశాలను విడిచి వెళు తున్నందుకు బాధగా ఉన్న ఉద్యోగరీత్యా బదిలీ తప్పదని మేము ఉన్నంతకాలం పాఠశాలలను అభివృద్ధి చేయడంలో సఫలీకృతం అయ్యామని భావిస్తున్నామువని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు గ్రామ పెద్దలు విద్యార్థులు సాదరంగా ఉపాధ్యాయులకు వీడ్కోలు పలికారు.

## జిందాల్ వలన నష్టపోయిన రైతాంగం పోరాటం చేస్తున్న ప్రభుత్వం స్పందించక పోవడం దారుణం.



**విజయనగరం జిల్లా, ప్రజా జ్యోతి న్యూస్, స్టాఫ్ రిపోర్టర్ రాము:** ఏపీ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు చల్లా జగన్..శృంగవరపుకోట జూన్ 25, (అన్వేషణ న్యూస్) జిందాలకు భూములులిచ్చి నష్టపోయిన రైతులు ఆదుకోవాలని ఆందోళన చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోక పోవడం దారుణమని ఏ పి రైతు సంఘం నాయకుడు చల్లా జెగన్ ఆందోళన వ్యక్తం చేసారు. నియోజక వర్గంలోని బొడ్డవార సమీపంలో జిందాల్ కంపిని ఏర్పాటుకు భూములు ఇచ్చి 18 సంవత్సరాలు పూర్తయినా నేటికీ జిందాల్ పరిశ్రమ రాకపోవడంతో 2013 చట్టం ప్రకారం ఐదు సంవత్సరాలు పరిశ్రమ పెట్టకపోతే రైతుల భూమికి రైతులకు ఇవ్వాలని నిబంధన ఉంది,ఈ నిబంధన ప్రకారం జిందాల కోసం రైతులు ఇచ్చిన భూములు రైతాంగానికి ఎవరి భూమి వారికి అప్పగించాలని డిమాండ్ చేశారు. మేము ఎవరము పరిశ్రమలకు వ్యతిరేకం కాదని పరిశ్రమలు ప్రభుత్వం పెట్టదలుచుకుంటే పరిశ్రమ ఏర్పాటుకు రైతుల నుంచి భూమి సేకరించి పరిశ్రమలో భూములిచ్చే రైతులకు ఉద్యోగ కల్పన చేయాలని కోరారు అలా కాకుండా అప్పటలో చేసుకున్న ఒప్పందాలని జీవో నెంబర్ 14 ద్వారా రద్దుచేసి , ఒక్క గేదెను కొనుక్కోనేందుకు సరిపడా ఎకరాకి రెండు లక్షలు ఇచ్చి రైతులను భూములు నుంచి వెళ్ళగొట్టాలంటే రైతాంగం గాని ఇక్కడున్న ప్రజా సంఘాలు గాని అంగీకరించేది లేదన్నారు, జీవో నెంబర్ 14 ప్రకారం తాటిపూడి నీరు రైతులకు కాకుండా పరిశ్రమలకి ఇస్తే రైతులు సర్వనాశనం అయ్యే ప్రమాదం ఉందన్నారు తక్షణమే ప్రభుత్వం అధికారులు కలుగజేసుకొని అప్పటిలో జిందాల కోసం సహకరించిన భూములను రైతాంగానికి అప్పగించి ఆ తర్వాతే మీరు పరిశ్రమలు పెట్టదలుచుకుంటే భూమి సేకరించాలన్నారు అప్పటివరకు ఆందోళన తీవ్రతను చేస్తావని జగన్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నిర్వశితులు తదితరులు పాల్గొన్నారు.

## అనుమతి లేని విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలి..



**విజయనగరం జిల్లా, ప్రజా జ్యోతి న్యూస్, స్టాఫ్ రిపోర్టర్ రాము:** .కార్పొరేట్ ప్రైవేట్ విద్యాసంస్థల ఫీజులు దోపిడీని అరికట్టాలి.. జిల్లా విద్యాశాఖ అధికారి మరియు ఉప విద్యాశాఖ అధికారులకు వినతి పత్రం అందజేసిన ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘం నాయకులు. విజయనగరం జిల్లాలో అనధికారంగా నడుపుతున్నటువంటి విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని అలాగే విద్యార్థుల దగ్గర నుండి అధిక ఫీజులు వసూలు చేస్తూన్న విద్యా సంస్థలపై చర్యలు తీసుకోవాలని జిల్లా విద్యాశాఖ అధికారులకు ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా సహాయ కార్యదర్శి పి గౌరీ శంకర్ మాట్లాడుతూ జిల్లాలో ఉన్నటువంటి కార్పొరేట్ ,ప్రైవేట్ విద్యాసంస్థలు ఫీజుల దోపిడీకి అంతులేకుండా పోయిందన్నారు. యూనిఫామ్ టెక్స్ట్ బుక్స్ షూలు టై బెల్ట పేరులతో విద్యార్థుల దగ్గర నుండి లక్షల రూపాయలు అక్రమంగా వసూలు చేస్తూన్నారని ఆయన అన్నారు.చాలావరక్కు విద్యాసంస్థలు టెక్స్ట్ బుక్కులు యూనిఫామ్ లు టై ఈ బెల్టు వంటివి తమ విద్య సంస్థలోనే తీసుకోవాలని పాఠశాల క్యాంపస్ లోనే ఒక స్టోర్ ని మెయింటైన్ చేస్తూ ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా పనిచేస్తూ ఉన్నాయి అన్నారు.సరైనటువంటి వసతులు లేనప్పటికీ విద్యార్థుల దగ్గర నుంచి లక్షల రూపాయలు ఫీజులు వసూలు చేస్తూ సరైనటువంటి విద్యను అందించకుండా విద్యను వ్యాపారం చేస్తున్నటువంటి విద్యా సంస్థలు పైన వెంటనే చర్యలు తీసుకొని ఈ విధంగా విద్యను వ్యాపారం చేస్తూ ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా పనిచేస్తూ ఉన్నటువంటి పాఠశాలల పైన వెంటనే చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ఏ.సుమన్ , భాస్కర్ , శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## లోకాలు కాచే లోకమాత శ్రీ జగ్గజనని మాత ఆషాఢ మాస ఉత్సవాలు



**నంద్యాల జిల్లా :జూన్ 25(ప్రజా జ్యోతి)** నేటి నుంచి జగజ్జనని మాత ఆలయంలో ఆషాడ మాస ఉత్సవాలు నంద్యాల పట్టణంలో వెలసిన జగజ్జనని మాత ఆలయంలో ఆషాడ మాస ఉత్సవాలు గురువారం నుంచి ప్రారంభమవుతాయని ఆలయ నిర్వాహకులు బుధవారం తెలిపారు. జులై 27వ తేదీ వరకు కొనసాగే ఈ ఆషాడమాస ఉత్సవాల్లో ఏపీ, తెలంగాణ రాష్ట్రాల నుంచే కాకుండా కర్ణాటక భక్తులు ఈ ఉత్సవాల్లో పాల్గొంటారన్నారు. నెల రోజుల పాటు అమ్మవారికి పుట్టింటి పట్టుచీర, సారే సమర్పణ కార్యక్రమం వేడుకగా నిర్వహించడం జరుగుతుందన్నారు. కావున ఉత్సవాలకు భక్తులు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలన్నారు

## 8 మంది పేకాటరాళ్లును అరెస్ట్ చేసిన వన్ టౌన్ సిఐ

74,500 నగదు స్వాధీనం



**గుంతకల్లు జూన్ 25 (ప్రజా జ్యోతి):** అనంతపురం జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు అదేవిధంగా గుంతకల్లు డిఎస్పి సూచనల మేరకు బుధవారం వన్ టౌన్ సి ఐ మస్తాన్ రావుకి రాబడిన ఖచ్చితమైన సమాచారం మేరకు గుంతకల్లు టౌను నందు ప్రశాంతినగర్ చివర దోబీ ఘాట్ సమీపంలో ఒక చెట్టు వద్ద కొంతమంది వ్యక్తులు డబ్బులు పెట్టి జూదమాడుతున్నారనే సమాచారంపై సిఐ అతని సిబ్బంది సహాయంతో సదరు పేకాట పై దాడి చేసి 8 మందిని పేకాటరాయలను అరెస్టు చేసి వారి వద్ద నుండి 74,500 అమౌంట్ మరియు 52 పేక ముక్కలు స్వాధీనం చేసుకోవడమైనది దీనిపైన కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించడమైనదని సి ఐ తెలిపారు.

# గంజాయి నిర్మూలనపై డీఐజీ శ్రీ గోపీనాథ్ జట్టి స్పష్టమైన ప్రణాళిక.




**విజయనగరం జిల్లా, ప్రజా జ్యోతి న్యూస్, స్టాఫ్ రిపోర్టర్ రాము:** విశాఖపట్నం రేంజ్ డీఐజీ శ్రీ గోపీనాథ్ జట్టి పత్రికా విలేకర్ల సమావేశం లో గంజాయి సాగు, అక్రమ రవాణా, వినియోగము, నిందితుల అరెస్టు, వారి ఆస్తుల జప్తు, డీ-అడిక్షన్ మొదలగు అంశముల గురించి వివరించడం జరిగినది. అల్లూరి సీతారామరాజు జిల్లా గిరిజన రైతులకు ప్రత్యామ్నాయ విత్తనాలు పంపిణీ: గిరిజనులు గంజాయి సాగు వైపు మళ్లకుండా, వారిని ప్రత్యామ్నాయ పంటల వైపు దారితీసేందుకు ప్రభుత్వం సహకారంగా 2024 2025 లలో 10,803 ఎకరాలలో, 4.68 మిలియన్ల విత్తనాలను ఉచితంగా పంపిణీ చేసినారు. ఇది వారి జీవనోపాధిని చక్కదిద్దే ప్రక్రియలో ఒక భాగమని పేర్కొన్నారు. ఫలితముగా జిల్లా లో గంజాయి సాగు తగ్గుముఖం పట్టింది. గిరిజన ప్రాంతాల్లో గంజాయి సాగు జరుగుతున్న ప్రదేశాలను గుర్తించేందుకు డ్రోన్లు వినియోగిస్తున్నామని, ఈ చర్యలు మంచి ఫలితాలు ఇస్తున్నాయని వెల్లడించారు. ఈ నెల 5 వ తారీకున పాడేరు లో జిల్లా స్థాయి అధి కారులతో సమావేశం నిర్వహించి ఈ సంవత్సరం సాగు కాలం లో తీసుకోవాలసిన జాగ్రత్తలు, గంజాయి సాగు నివారణ చర్యలు గురించి అన్నీ భాగస్వామ్య శాఖలతో చర్చించి కార్యాచరణ రూపొందించడం జరిగినది. గ్రామ స్థాయి లో అన్ని ప్రభుత్వ శాఖల ఉద్యోగులను భాగస్వామ్యం చేసి గ్రామస్తులతో గంజాయి సాగు నిర్మూలనకు గ్రామ సభలు నిర్వహించి తీర్మానం చేయాలని ఆదేశించడం అయినది. గంజాయి సాగు నిర్మూలన కోసం ప్రజల్లో అవగాహన పెంచడం ఎంతో అవసరం కనుక గ్రామ స్థాయి లో ప్రచార కార్యక్రమాలు నిర్వహించాలి. గంజాయి సాగు, రవాణా అరికట్టుటకు గ్రామ స్థాయి నుండి సమాచార సేకరణ జరుగుతుంది. గడచిన 2024-2025 వ సంవత్సర కాలము లో గంజాయి అక్రమ రవాణా పై 694 కేసులు నమోదు చేసి 40,063 కిలోల గంజాయి, 18 కిలోల హసిష్ ఆయిల్ స్వాధీన పర్చుకొని , 478 వాహనాలను జప్తు చేసి, 1945 ముద్దాయి లను అరెస్ట్ చేయటం జరిగినది. ఒడిష రాష్ట్ర ఉన్నత అడికారులతో ఎప్పటికప్పడూ శమావేశాలు నిర్వహించడం జరుగుతుంది గంజాయి అక్రమ రవాణా అరికట్టుటకు గాను 26 స్టాటిక్ చెక్ పోస్ట్ లను ఏర్పాటు చేసి, వాటికి సీసీటివి లను అమర్చడం జరిగినది. ఈ చెక్ పోస్ట్ ల వద్ద 183 కేసులు నమోదు చేసి 11047 కిలో ల గంజాయి, 2.1 కిలోల హసిష్ ఆయిల్ స్వాధీన పర్చుకొని , 469 ముద్దాయి లను అరెస్ట్ చేయటం జరిగినది. వీటికి అదనం గా 289 డైనమిక్ చెక్ పోస్ట్ లను ఏర్పాటు చేయడం జరిగినది. ఈ చెక్ పోస్ట్ ల వద్ద 237 కేసులు నమోదు చేసి 21070 కిలో ల గంజాయి, 1.05 కిలోల హసిష్ ఆయిల్ స్వాధీన పర్చుకొని , 743 ముద్దాయి లను అరెస్ట్ చేయటం జరిగినది. అక్రమ గంజాయి రవాణా వ్యాపారం చేసే 8 మంది నేరస్తులకి చెందిన 9,76,84,724 రూపాయల ఆస్తులు స్వాధీనం చేసుకోవడం జరిగినది. గంజాయి అక్రమ రవాణాలో పాల్గొంటున్న వ్యక్తుల ఆస్తులను గుర్తించి, ప్రజల సహకారంతో సమగ్ర సమాచారం సేకరించాల్సిన అవసరాన్ని తెలియజేశారు. 1310 మంది గంజాయి నేరస్తుల కదలికల మీద నిఘా కోసం షీట్స్ తెరవడం జరిగినది. 50 మంది ముద్దాయి ల మీద చట్టం మరియు 19 మంది ముద్దాయి ల మీద చట్టం ప్రయోగించడానికి ప్రతిపాదించడం జరిగినది. తరుచుగా గంజాయి రవాణా కార్యకలాపాలలో పాలుపంచుకొనే 527 మంది నేరస్తులను మరియు గంజాయి తో పాటు ఇతర నేరములలో పాల్గొన్న 348 మంది నేరస్తులను గుర్తించడం జరిగినది. నేర తీవ్రతను బట్టి వారిమీద చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరిగినది. ? ఈ ఏడాది 2024-2025 వ సంవత్సర కాలము లో 23 కేసు లలో 40 మంది ముద్దాయి లకు కోర్టు లు శిక్షలు విధించడం జరిగినది. వీరిలో 20 మంది ముద్దాయి లకు 10 నుండి 20 సంవత్సరాలు వరకు శిక్ష లు విధించడం జరిగినది. మాదక ద్రవ్యాల వినియోగం వల్ల కలిగే నష్టం గురించి పాఠశాల, కళాశాల లలో విద్యార్థులకు పోస్టర్లు, ఫ్లెక్సీలు, వాల్ పెయింటింగ్స్, సామాజిక మాధ్యమాలు మీడియా ద్వారా అవగాహన కల్పించడం ప్రధాన ఉద్దేశ్యం గా నిర్ణయించడం జరిగినది. ఈ ఏడాది కాలములో 10,654 అవగాహనా సదస్సులు నిర్వహించి 3039 విద్యా సంస్థ లను మరియు అన్ని గ్రామాలను భాగస్వామ్యం చేయడం జరిగినది. గంజాయి వినియోగంలో పాలుపంచుకున్నవారిని కేవలం శిక్షించడం కాకుండా, వారి పునరావాసం కోసం పునరావాస కేంద్రాల ద్వారా చికిత్స అందిస్తున్నామని తెలిపారు. ఇప్పటివరకు 51 మంది గంజాయి వినియోగదార్లపై కేసులు నమోదు చేయడమే కాకుండా 161 మంది గంజాయి వినియోగదార్లను పునరావాస కేంద్రాలకు చికిత్స నిమిత్తం తరలించడం జరిగినది. గంజాయి కేసులు లలో సమగ్ర దర్యాప్తు కొరకు పోలీస్ అధికార్లకు ఎప్పటికప్పుడు శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఫిబ్రవరి నెలలో అనకాపల్లి, విజయనగరం మరియు శ్రీకాకుళం లలో 4 శిక్షణా కార్యక్రమాలు నిర్వహించడం జరిగినది. ఇటీవల దామోదరం సంజీవయ్య జాతీయ న్యాయ విశ్వవిద్యాలయం ఆద్వర్యం లో నిర్వహించడం జరిగినది. దీనిద్వారా దర్యాప్తు అధికారులు క్షుణ్ణంగా సాక్ష్యాధారములు సేకరించి నిందితులకు కఠిన శిక్షలు పడే విదముగా నైపుణ్యం పెంపొందించడం జరిగినది. పాత కేసుల లో పట్టుబడిన 72,196 కేజీ ల గంజాయి 74.26 కేజీ ల హసిష్ ఆయిల్ ను జనవరి, ఫిబ్రవరి, మార్చి నెలలలో ధ్వంసం చేయడం జరిగినది. గంజాయి నిర్మూలన ఒక్క పోలీసుల బాధ్యత కాదు, ప్రతి పౌరుడు సహకరించాలి. దీనికోసం సమాజంలోని ఉన్నత స్థాయి వ్యక్తులు, ప్రజా ప్రతినిధులు సహకారంతో చిట్ట చివరి స్థాయి వరకూ అవగాహన కలిగించడానికి రాబోయే 6 నెలల కాలమునకు ప్రణాళికలు రచించడం జరిగినది. గ్రామ పండుగలలో, తీర్థాలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం, స్వచ్ఛంద సంస్థల కార్యకలాపాలలో కూడా గంజాయి నిర్మూలన ఒక భాగం చేయడానికి నిర్ణయించడం జరిగినది. యువతను రక్షించేందుకు, సమాజాన్ని ఆరోగ్యంగా ఉంచేందుకు మనందరం కలసి పనిచేయాలి అని డీఐజీ గోపీనాథ్ జట్టి పిలుపునిచ్చారు.

# జిందాల్ నిర్వాసితులకు న్యాయం చేయాలని నవోదయ స్కూల్ సమీపంలో హైవే పక్కన నిరసన.





**శృంగవరపుకోట ప్రజా జ్యోతి రిపోర్టర్ సురేంద్ర.** జిందాల్ లో నష్టపోయిన రైతాంగం బొడ్డవర నవోదయ స్కూల్ మధ్యలో టెంపరేసి పోరాటం చేస్తున్న నేపథ్యంలో ఏపీ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు చల్లా జగన్ మాట్లాడుతూ భూములు ఇచ్చి జిందాల్ కి భూములు ఇచ్చి 18 సంవత్సరాలు పూర్తయినా నేటికీ జిందాల్ పరిశ్రమ రాకపోవడంతో 2013 చట్టం ప్రకారం ఐదు సంవత్సరాలు పరిశ్రమ పెట్టకపోతేనే రైతుల భూమికి రైతులకు ఇవ్వాలని నిబంధన ఉంది ఈ నిబంధన ప్రకారం జిందాల కోసం భూములు ఇచ్చిన రైతాంగానికి ఎవరి భూమి వారికి అప్పగించాలని డిమాండ్ చేశారు మేము ఎవరము పరిశ్రమలకు వ్యతిరేకం కాదని ఎం ఎస్ ఎం మీ లు ప్రభుత్వం పెట్టదలుచుకుంటే మరల ఆ రైతుల నుంచి భూమి సేకరించి పరిశ్రమలో పెట్టి ఉద్యోగ కల్పన చేయాలని కోరారు అలాకాకుండా అప్పటలో చేసుకున్న ఒప్పందాలని జీవో నెంబర్ 14 ద్వారా రద్దుచేసి , ఒక్క గేదెను కొనుక్కోనేందుకు సరిపడా ఎకరాకి రెండు లక్షలు ఇచ్చి రైతులను భూములు నుంచి వెళ్ళగొట్టాలంటే రైతాంగం గాని ఇక్కడున్న ప్రజా సంఘాలు గాని అంగీకరించేది లేదన్నారు, జీవో నెంబర్ 14 ప్రకారం తాటిపూడి నీరు రైతులకు కాకుండా పరిశ్రమలకి ఇస్తే రైతులు సర్వనాశనం అయ్యే ప్రమాదం ఉందన్నారు తక్షణమే ప్రభుత్వం అధికారులు కలుగజేసుకొని అప్పటిలో జిందాల కోసం సహకరించిన భూములను రైతాంగానికి అప్పగించి ఆ తర్వాతే మీరు పరిశ్రమలు పెట్టదలుచుకుంటే భూమి సేకరించాలన్నారు అప్పటివరకు ఆందోళన తీవ్రతను చేస్తావని జగన్ హెచ్చరించారు

# భగవాన్ బిర్సాముండా జయంతి లో పాల్గొన్న లోతుగెడ్డ తులసీ వర ప్రసాద్ రావు..





**కొత్తూరు, జూన్ 25ప్రజా జ్యోతి న్యూస్** కొత్తూరు మండలం అడ్డంగి గ్రామంలో ఆదివాసుల అభ్యున్నతి లక్ష్యంగా బీర్సా ముండా జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లోతుగెడ్డ తులసీ వర ప్రసాద్ రావు మాట్లాడుతూ గిరిజన గ్రామాల అభివృద్ధి మరియు మౌలిక సదుపాయాలు లక్ష్యంగా ఎన్డీఏ కూటమి ప్రభుత్వం కలిపిస్తుందని తులసీ వర ప్రసాద్ రావు అన్నారు. ఎన్డీఏ ప్రభుత్వం అమలు చేసిన ఈ పథకాలను గిరిజనులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. గిరిజన సంక్షేమ మరియు అభివృద్ధి కోసం ఎన్డీఏ ప్రభుత్వ ఇస్తున్న పథకాలు అయిన మొదలగు పథకాల అమల తీరును గిరిజనులకు క్షుణ్ణంగా వివరిస్తూ గిరిజన సమస్యలను ఎమ్మెల్యే మామిడి గోవిందరావు ద్వారా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలుపుతూ,సదరు పథకాల ద్వారా గిరిజన ప్రాంతాల అభివృద్ధికి మౌలిక సదుపాయాలు కల్పించాలని అందుకోసం సంబంధిత అన్ని శాఖల అధికారులతో సమన్వయం చేసుకుని గిరిజన ప్రాంతాలకు మౌలిక సదుపాయాలు వెంటనే ఏర్పాటు అయ్యేలా చూడాలని సూచించిన లోతుగెడ్డ తులసీ వర ప్రసాద్ రావు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు, కూటమి నాయకులు ,కార్యకర్తలు, పరిసర ప్రాంత గిరిజనలు పాల్గున్నారు.

## డెంగ్యూ జ్వరముతో గిరిజన యువకుడు మృతి.



**అనంతగిరి. జూన్. 25. ప్రజా జ్యోతి న్యూస్ రిపోర్టర్ శంకర్** అల్లూరి సీతారామరాజు జిల్లా. అనంతగిరి మండలం. పెద్ద బిడ్డ గ్రామపంచాయతీ పరిధి చెరుకుమడత గ్రామానికి చెందినకోనేపు శ్రీనుగత కొద్దిరోజులుగా డెంగ్యూ జ్వరంతో బాధపడు తుండగచికిత్సనిమిత్తం విశాఖపట్నం కెజి. హెచ్ ఆసుపత్రికి తరలించి వైద్యం అందించినప్పటికీ ఫలితం లేకపోవడంతో. బుధవారం నాడు శ్రీను మృతి చెందినట్లు కుటుంబీకులు. గ్రామస్తులు ప్రజా జ్యోతిక తెలిపారు. స్థానిక యువకుడు మృతి చెందడంతో చెరుకుమడత గ్రామంలో విషాదం అలుముకుంది.

## ఎస్ కె పి కళాశాలలో సంవిధాన్ హత్య దివాస్



**గుంతకల్లు జూన్ 25 (ప్రజా జ్యోతి):** స్థానిక శ్రీ కన్యకా పరమేశ్వరి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో (ఎస్ కే పి) రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు బుధవారం "సంవిధాన్ హత్య దివస్" కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ లక్ష్మయ్య, వైస్ ప్రిన్సిపల్ శర్మ,చరిత్ర అధ్యాపకులు డాక్టర్ గోపినాయక్ మాట్లాడుతూ మనదేశంలో 1975 -77 సంవత్సరాలలో దాదాపు 21నెలల పాటు దేశవ్యాప్తంగా ఎమర్జెన్సీ విధించడం జరిగిందనీ,ఆ సమయంలో దేశ వ్యాప్తంగా వేలాది మందిని అరెస్టు చేసి జైలలో ఉంచడం జరిగింది. జూన్ 25 రాత్రి దేశ ప్రజలు నిద్రలో ఉండగానే ఎమర్జెన్సీని ప్రకటించారు. ఒక్క రోజులోనే దేశం అంతా పెద్ద జైలుగా మారిపోయింది. ముఖ్యంగా భారత రాజ్యాంగం ప్రసాదించిన ప్రాథమిక హక్కులను రద్దు చేశారు. ఏక వ్యక్తి నియంతృత్వ పాలనకు దారి తీసింది. దాదాపు 21 నెలలు ఎమర్జెన్సీ తర్వాత దేశ వ్యాప్తంగా జరిగిన ఎన్నికలలో ప్రజలు విభిన్నమైనటువంటి తీర్పునిచ్చారు. ఈ సంఘటన జరిగి సరిగ్గా 50 సంవత్సరాలు గడిచిపోవడం వల్ల ప్రస్తుతం ఈ కార్యక్రమం ద్వారా సంవిధాన్ హత్య దివాస్ గురించి నేటి యువతకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ జనార్ధన శాస్త్రి, డాక్టర్ నాగరాజు, నారాయణ, బసవరాజు అధ్యాపక, అధ్యపకేతర సిబ్బంది మరియు విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆనాటి చీకటి రోజులకు 50 వసంతాలు ..




**పాతపట్నం జూన్ 25, ప్రజా జ్యోతి న్యూస్** శ్రీకాకుళం సన్ డిగ్రీ కాలేజీలో బీజేపీ జిల్లా అధ్యక్షులు సిరిపురం తేజేశ్వరరావు అధ్యక్షతన "కాంగ్రెస్ విధించిన అత్యవసర పరిస్థితి, చీకటి అధ్యాయనానికి 50 వసంతాలు పూర్తయిన సందర్భంగా ఈ కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య వక్త, విశిష్ట అతిధిగా పీవీ రమణ మూర్తి పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ ఎమర్జెన్సీ విధించే సమయం లో పడిన కష్టాలను విద్యార్థులతో పంచుకున్నారు. ఈ ఎమర్జెన్సీ ప్రజాస్వామ్యనికి హత్య జరిగిన రోజు అని అన్నారు. 1975 లో ఆనాటి ప్రధాని ఎమర్జెన్సీ విధించి నేటికీ 50 ఏళ్ళు అని, ఆనాటి కాంగ్రెస్ గవర్నమెంట్ అలాంటి చీకటి రోజులు ఈ దేశంలో పరిపాలన సాగించిందని అన్నారు. అప్పటి రోజుల్లో ఈ దేశం కోసం సత్యాగ్రహం లో పాల్గొనడం, కరపత్రాలు పంచి జైలుకు వెళ్లిన రోజులు గుర్తుచేసుకుని ఎన్నో విషయాలు తెలియజేసారు. ఆయనకు శ్రీకాకుళం జిల్లా బీజేపీ తరుపున సన్మాన కార్యక్రమం చేసారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర సెల్స్ అండ్ డిపార్ట్మెంట్ ప్రభారీ పైడి వేణుగోపాల్, రాష్ట్ర అధికార ప్రతినిధి పూడి తిరుపతిరావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అట్టాడ రవిబాబి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సవ్వనా ఉమామహేశ్వరీ, జిల్లా ప్రధాన కార్యదర్శి గాంధీ, ఈ కార్యక్రమ ఇంచార్జ్ లు కిల్లి లక్ష్మణరావు, సురవరపు పద్మ, మండల అధ్యక్షులు, జన మోర్చా నాయకులు, సంఘ్ పరివార్ క్షేత్రాలు, బీజేపీ వివిధ రకాల బాధ్యతలలో ఉన్న నాయకులు, కార్యకర్తలు, కాలేజీ విద్యార్థులు పాల్గొన్నారు. అధికారులు, కూటమి నాయకులు,కార్యకర్తలు, పరిసర ప్రాంత గిరిజనలు పాల్గున్నారు.

## ఇటికల కోట గ్రామంలో పీఎం-జన్‌మన్ కార్యక్రమాన్ని నిర్వహించిన...

ఎంపీడీవో సిహెచ్ శ్రీనివాస బాబు, సర్పంచ్ సున్నం చంద్రమ్మ





**పోలవరం ప్రజా జ్యోతిన్యూస్ జూన్ 25** పోలవరం మండలం ఇటికలకోట గ్రామంలో సర్పంచ్ సున్నం చంద్రమ్మ అధ్యక్షతన గ్రామంలో పీఎం జన్మన్ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఎంపీడీవో సిహెచ్ శ్రీనివాస బాబు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర పథకాల ద్వారా పక్కా ఇళ్ల నిర్మాణం, రహదారుల అభివృద్ధి, మొబైల్ మెడికల్ యూనిట్ల ద్వారా ఆరోగ్య పరిరక్షణ, నిరంతర నీటి సౌకర్యం, ప్రతి ఇంటికీ విద్యుత్, అంగన్వాడీ కేంద్రాల ఏర్పాటు, మల్టీపర్పస్ కేంద్రాలు, సోలార్ వీధి దీపాలు, మొబైల్ టవర్లు, కేంద్ర ప్రభుత్వానికి సంబంధించిన అన్ని పథకాల ద్వారా లబ్ధి పొందాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో వీఆర్వో బుచ్చమ్మ,ఏపిఎం జేమ్స్, ఏపీవో వెంకటేశ్వరరావు, సచివాలయ సెక్రటరీ కృష్ణమూర్తి, ఐసిడిఎస్ సూపర్వైజర్ రాణి, ఎంజిఎన్ఆర్ఇజిఎస్ సిబ్బంది శేఖర్ మరియు అన్ని శాఖల సిబ్బంది, గ్రామ ప్రజలు, అధికారులు పాల్గొన్నారు.